neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 09 బుధవారం సెప్టెంబర్ 2026 సంపుటి : 22 సంచిక :288 పేజీలు 12 వెల : 5/-


## స్పీకర్‌ను బెదిరించే హక్కు హరీశ్‌రావుకు ఎవరిచ్చారు..?

- స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వడానికి మీరెవరని ప్రశ్నించిన శ్రీధర్ బాబు
- స్పీకర్ ను బెదరించేలా మాట్లాడటం సభా సంప్రదాయాలకు విరుద్ధమని వ్యాఖ్య

అసెంబ్లీ స్పీకర్ స్థానాన్ని ఉద్దేశించి హరీశ్‌రావ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబీచేయొద్దు" అని శాసించడానికి ప్రతిపక్ష నేతలెవరని సూటిగా నిలదీశారు. రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉన్న స్పీకర్‌ను బెదిరించేలా వ్యవహరించడం సభా సంప్రదాయాలకే విరుద్ధమని స్పష్టం చేశారు.

## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం...

- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు
- వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ
- పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్



గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. ...మిగతా 2 లో...

## ప్రధాని మోదీ సభ వేదిక వద్ద కలకలం...

- నకిలీ పీఎంఓ ఐడీ, గన్‌తో ఇద్దరు అదుపులోకి!
- ఒకరి వద్ద నకిలీ పీఎంఓ ఐడీ కార్డు, మరొకరి వద్ద గన్ గుర్తింపు
- ముంబైలోని అంబానీ కల్చరల్ సెంటర్‌లో ఘటన
- భద్రతా డ్రిల్ నిర్వహిస్తుండగా పట్టుకున్న పోలీసులు
- గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో పాల్గొననున్న ప్రధాని మోదీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్న కార్యక్రమ వేదిక వద్ద కలకలం రేగింది. నకిలీ గుర్తింపు కార్డు, తుపాకీతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామంతో భద్రతా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (ఎన్ఎంఏసీసీ) వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.ప్రధాని మోదీ మంగళవారం సాయంత్రం జరగనున్న 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ (జీఎఫ్ఎఫ్) 2026' ప్రారంభోత్సవానికి హాజరుకావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి పోలీసులు భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తూ డ్రిల్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని విచారించగా, 24 ఏళ్ల రోహన్ పరేఖ్ అనే వ్యక్తి తనను తాను ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) అధికారిగా పరిచయం చేసుకున్నాడు. అతని వద్ద ఉన్న గుర్తింపు కార్డును పరిశీలించగా అది నకిలీదని తేలింది. అదే సమయంలో అతని గన్ మన్ వద్ద ఉన్న తుపాకీని కూడా పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.వెంటనే వారిద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు, తదుపరి దర్యాప్తు నిమిత్తం ఈ కేసును ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. ప్రస్తుతం అధికారులు వారిని ముమ్మరంగా విచారిస్తున్నారు. వారి మొబైల్ ఫోన్లు, గుర్తింపు పత్రాలు, ఇతర సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఆరోపణలు నిర్ధారణ అయిన అనంతరం వారిపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రధాని పర్యటనకు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## కేటీఆర్, హరీశ్ రావుల అరెస్ట్...

- మేడ్చల్ వద్ద అడ్డుకున్న పోలీసులు
- రోడ్డుపైనే నిరసనకు దిగిన కేటీఆర్, హరీశ్ రావు





- కేసీఆర్‌ను కలిసేందుకు అసెంబ్లీ నుంచి బయలుదేరిన బీఆర్ఎస్ నేతలు

ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో ఉన్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ కీలక నాయకత్వాన్ని పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకుని అరెస్టు చేయడం తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లికి పయనమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు పలువురు ఎమ్మెల్యేల వాహనాల కాన్వాయ్‌ను మేడ్చల్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు బారికేడ్లు పెట్టి నిలిపివేశారు.

...మిగతా 2 లో...



## 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

- కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం
- కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని విమర్శ
- ప్రభుత్వంపై డైవర్షన్ రాజకీయాల ఆరోపణ
- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్
- దళిత, గిరిజన హామీలు అమలు చేయాలని డిమాండ్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ...మిగతా 2 లో...



## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

- బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రచారం చేసే ఛాలెంజ్
- అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్న కోమటిరెడ్డి
- తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలని ఆకాంక్ష

తెలంగాణ విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2026'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారం ఉంది కానీ: స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు

- తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారం తనకు ఉందన్న స్పీకర్
- బీఆర్ఎస్‌లా సస్పెన్షన్ల సంస్కృతి తమది కాదని స్పష్టీకరణ
- ఈ వ్యవహారంలో కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకునే అధికారం తనకు ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఆ దిశగా వెళ్లడం లేదని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. తాతా మధు శాసనసభ సభ్యుడు కాకపోయినప్పటికీ (ఎమ్మెల్సీ), సభాధిపతిగా ఆయనపై చర్య తీసుకునే అధికారం తనకు ఉందని ఆయన పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

## అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం

నీలగిరి వార్త:

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూ నికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంత మంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నిం చారు. ఈ ప్రశ్నతోనే సాంకేతికతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెర్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని గుర్తుచేశారు.



## మంత్రుల శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా

- కేబినెట్ విస్తరణ ఊహాగానాలపై మహేశ్ గౌడ్ స్పందన
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేబినెట్ పునర్‌వ్యవస్థీకరణపై సూచనలు చేశానని వెల్లడి
- తనకు మంత్రి పదవి ఇవ్వడం అధిష్ఠానం నిర్ణయమన్న మహేశ్ గౌడ్

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహాగానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ఎమ్మెల్యేలతో చావు రాజకీయాలు చేయిస్తారా?: వేముల ప్రశాంత్ రెడ్డి నిప్పులు

- కేసీఆర్‌ను అంతమొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్న ప్రశాంత్ రెడ్డి
- కేసీఆర్ నివాసం ముట్టడి రేవంత్ ఆలోచనే అని ఆరోపణ
- కేసీఆర్ చావు గురించి మాట్లాడినందుకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను భౌతి కంగా అంతమొందించేందుకు కాం గ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని... స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చావును కోరుకుంటున్నార ంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేము ల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



...మిగతా 2 లో...

## మహిళల ముందు హరీశ్ రావు బట్టలు విప్పుతారా?: సీతక్క ఫైర్

- దళిత వర్గానికి చెందిన స్పీకర్ కు గౌరవం ఇవ్వడం లేదన్న సీతక్క
- సబితను తోసింది ఎవరో విజువల్స్ చూస్తే తెలుస్తుందన్న మంత్రి
- మహిళా పోలీసు అధికారులపై బీఆర్ఎస్ నేతలు దుర్భాషలాడిన దృశ్యాలు రికార్డయ్యాయని వెల్లడి

శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అత్యంత హేయమైన, అనుచిత వ్యాఖ్యలు చేసి, ఇప్పుడు ఏమీ ఎరుగనట్లు తప్పించుకోవాలని చూస్తున్నారని పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



# భద్రత, బందోబస్తు కోసం గణేష్ మండపాల వివరాలను ఆన్‌లైన్ ఇంటిమేషన్లో నమోదు చేయాలి

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పోలీసు శాఖ రూపొందించిన గణేష్ మండపాల నిర్వహణకు సంబంధించిన ఆన్‌లైన్ ఇంటిమేషన్ విధానం కేవలం మండపం నిర్వహణకు సంబంధించిన వివరాలను ముందస్తుగా పోలీసు శాఖకు తెలియజేయడం కోసం మాత్రమే రూపొందించబడిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ వివరాల ఆధారంగా గణేష్ మండపాల వద్ద భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేయడం పోలీసులకు సులభతరం అవుతుందని పేర్కొన్నారు.మండపాల వివరాల ఆన్‌లైన్ ఇంటిమేషన్ నమోదుకు ఎటువంటి రుసుము లేదని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి ముందు పోలీసు శాఖకు ముందస్తు సమాచారం అందించేందుకు కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అందుకోసం వెబ్‌సైట్‌లో మండపానికి సంబంధించిన వివరాలను నమోదు చేసి, దరఖాస్తును సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అందించాలని సూచించారు.

**గణేష్ మండపాల నిర్వాహకులు పాటించాల్సిన సూచనలు**

1. భద్రత, బందోబస్తు కోసమే గణేష్ ఆన్‌లైన్ ఇంటిమేషన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు శాఖకు సహకరించాలి. 2. గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాలు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.

3. మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత శాఖల అనుమతులు, విద్యుత్ శాఖ అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి.

4. మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదే. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

5. మండప కమిటీ వివరాలు, మండపం బాధ్యత వహించే నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లను మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి.

6. గణేష్ మండపాల వద్ద 24 గంటలు కనీసం నలుగురు వాలంటీర్లు ఉండేలా నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలి.

7. గణేష్ ప్రతిమను ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్డును నాణ్యతతో నిర్మించాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

8. అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తగా ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, నీటితో కూడిన డ్రమ్ములు, ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలి.

9. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు తగిన సంఖ్యలో వాలంటీర్లను నియమించాలి.

10. మండపాల్లో, శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు.

11. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చిన్న స్పీకర్లను పోలీసు శాఖ అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి.

12. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.

13. మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడటం, అసభ్యకర నృత్యాలు నిర్వహించడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు లేదా పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం.

14. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం.

15. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.




16. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక, ఇతర కార్యక్రమాల వివరాలను పోలీసులకు ముందుగానే తెలియజేయాలి. తద్వారా అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

17. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన రోజున నిర్ణీత సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి.

18. మధ్యాహ్నం నుంచే గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించి, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.

19. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, నిమజ్జనం రోజుల్లో నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభాయాత్ర నిర్వహించాలి.

20. గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లకూడదు.

21. శోభాయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా నినాదాలు చేయకూడదు.

22. శోభాయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం.

23. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రూమర్లు, వదంతులను నమ్మకూడదు. ఏదైనా సందేహం ఉంటే సంబంధిత పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలి.

24. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతనిచ్చే పోలీసు శాఖ.. గణేష్ మండపాల వద్ద లేదా శోభాయాత్రలో మహిళలు, పిల్లలకు ఇబ్బందులు 24. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతనిచ్చే పోలీసు శాఖ.. గణేష్ మండపాల వద్ద లేదా శోభాయాత్రలో మహిళలు, పిల్లలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటుంది.

25. గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలు మంచి కండిషన్‌లో ఉండాలి. డ్రైవర్‌కు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలి.

26. గణేష్ మండపాల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీసు శాఖ సిబ్బంది మండపాలను పర్యవేక్షిస్తారు. వారికి నిర్వాహకులు సహకరించాలి.

27. పోలీసు శాఖ సూచించిన నియమ నిబంధనలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖకు నిర్వాహకులు పూర్తిగా సహకరించాలి.

# బిఆర్ఎస్ పార్టీ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నటువంటి స్పీకర్ పై అవమానకరంగ మాట్లాడినటువంటి బిఆర్ఎస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. చట్ట సభల్లో స్పీకర్ పదవి కి అత్యున్నత ప్రాధాన్యతః, గౌరవం ఉంటాయి. అటువంటి స్థానలో ఉన్నటువంటి దళిత వర్గానికి చెందిన స్పీకర్ పై అనుచితవ్యాక్యలు చేయడం, అసభ్య పదజాలంతో దూషించడం బిఆర్ఎస్ నాయకుల నిరంకుశంత్వానికి నిదర్శనం.ఎమ్మెల్సీ తాత మధుపై వెంటనే శాసన మండలి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.10 సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎ ఒక్క దళితుడిని కూడా గౌరవించలేదని,దళితుడిని సీఎం చేస్తా అని మాటిచ్చి మోసం చేసి,ఉప ముఖ్యమంత్రి పదవి రాజయ్య కి ఇచ్చి అవమానకర రీతిలో వెల్లగొట్టినటువంటి మీరా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేది అని విమర్శించారు.స్వంత సోదరిని కూడా పట్టించుకోని మీరు సహచర మహిళా నేతలను ముందు వరసలో పెట్టి నీచమైన రాజకీయాలు చేయడానికి సిగ్గు లేదా అని దుయ్యబట్టారు.ప్రజా క్షేత్రంలోనే బంగపడ్డ మీరు మళ్ళీ లేనిపోని డ్రామాలు ఆడి,సెల్ఫ్ గోల్ చేసుకొని డిపాజిట్లు కూడా దక్కించుకోలేని స్థితిలోకి వెళ్తున్నారని ఎద్దేవా చేశారు.

1000 రోజుల ప్రజాపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు మీకు ఏ మాత్రం లేదని,కమిషన్ల ప్రభుత్వం మీదని,కమిట్ మెంట్ తో ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం మాధని, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న మా పై బురద చల్లే ప్రయత్నం చేస్తే మీకు భంగపాటు తప్పదని హేచ్చరించారు.

# కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన ఎక్సైజ్ శాఖ అధికారులు

### ఎక్షైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాకు బదిలీపై పలువురు ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చారని ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు అధికారులు నియమితులయ్యారని ఆయన పేర్కొన్నారు.

బదిలీపై వచ్చిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి:

బి. శ్రీనివాస్ -- ఏపీఈఎస్, కామారెడ్డి,
కె. పోశెట్టి -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి,
ఎం.డి. అక్బర్ హుస్సేన్ -- పీఅండ్ఈఐ, సీపీ సలాబత్‌పూర్,
వై. సర్వేశ్వర్ రావు -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ దోమకొండ,
జి. లావణ్య సంధ్య -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ బాన్సువాడ,
వినోద్ రాథోడ్ -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ బిచ్కుంద,
చ. మంగమ్మ -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ ఎల్లారెడ్డి,
వి. శ్రీనివాసులు -- పీఅండ్ఈఐ, డీటీఎఫ్ కామారెడ్డి,
టి. కిరణ్ -- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి,
కె. విజయ సిద్ధార్ధ -- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి,
ఎం.డి. షఫియుల్లా ఖాన్ -- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ బిచ్కుంద.

జిల్లాలో ఎక్సైజ్ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, చట్టపరమైన నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు విధులు నిర్వహించాలని ముకుంద రెడ్డి సూచించారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 15 వందల మంది సుహాసినిలుతో శ్రావణమాసం కుంకుమార్చన









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పురోహితులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం శ్రావణమాసం కుంకుమార్చనలో సుమారు 15 వందల మంది సుహాసినిలు పాల్గొనడం జరిగింది. శ్రావణ మాస కుంకుమార్చనలో కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు పట్టణ యువజన సంఘం వాసవాంబ సేవ కమిటీ కుసుమ పుద్రిక మహిళల సంఘం వారు కుంకుమార్చనలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా, కూర శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కన్యక పరమేశ్వరి దేవాలయంలో మొట్టమొదటిసారిగా 15 వందల మంది మహిళలు కుంకుమార్చనలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కుంకుమార్చనలో లోక కళ్యాణార్థం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా జరగాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిపిశెట్టి భాస్కర్, అతిమాముల రమేష్ గుప్తా, మొగిలిపల్లి రమేష్, కుబీర్, పట్నం రమేష్, లచ్చు రమేష్ మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ముట్టడి

### దళిత నాయకులను అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, దళిత నాయకులు గడ్డం ప్రసాద్ ని, ఆయన తల్లిని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తాతా మధు అనుచిత, అన్‌పార్లమెంటరీ పదజాలంతో దూషించడాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ముట్టడి కార్యక్రమానికి దళిత నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులు దళిత నాయకులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు భూమని బాలరాజు మరియు పలువురు దళిత నాయకులను గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.దళిత నాయకులను అరెస్ట్ చేయడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. దళిత సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా సంబంధిత నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.దళిత నాయకుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, దళితులపై జరిగే అవమానాలను ప్రశ్నించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.



# అంబేడ్కర్ చౌరస్తాలో పారిశుద్ధ్యం మందగించింది.

### బాధ్యత లేని మున్సిపల్ అధికారులు

**నీలగిరి వార్త:**



నగరంలోని కోర్టు చౌరస్తాలో పారిశుద్ధ్యం మందగించింది. చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గడ్డి పెరిగి, వివిధ రాజకీయ పార్టీలు నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన లోగోలు, కవర్లు, ఇతర చెత్త పేరుకుపోయినట్లు స్థానికులు వాపోతున్నారు. దీంతో అంబేడ్కర్ విగ్రహం పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు కరీం నగర్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అంబేడ్కర్ చౌరస్తా వద్దకు వచ్చి నిత్యం ధర్నాలు, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే కార్యక్రమాలుబేడ్కర్ విగ్రహం ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. విగ్రహం చుట్టూ పెరిగిన గడ్డిని తొలగించి, పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, భవిష్యత్తులో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించే వారు కూడా పారిశుద్ధ్యాన్ని పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అంబేడ్కర్ చౌరస్తా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొండగట్టు ఆంజనేయ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న హైడ్రా కమీషనర్ ఎ వి రంగనాథ్

**నీలగిరి వార్త:**



దేశంలోనే ప్రసిద్ధి గాంచిన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని హైదరా బాద్ హైడ్రా కమీషనర్ ఐపిఎస్ ఐజి ఎ.వి. రంగనాథ్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ అంజనా రెడ్డి పూర్ణకుంభంతో రంగనాథ్ కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఎ.వి. రంగనాథ్ కుటుంబ సభ్యులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేసి అర్చకులచే ఆశీర్వచనం ఈవో ఇప్పించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డి.ఎస్.పి. పురుషోత్తం రెడ్డి,మల్యాల సి.ఐ. రాజు కుమార్, మల్యాల ఎస్.ఐ. సందీప్ కుమార్, కొడిమ్యాల ఎస్.ఐ.నరేష్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు జితేంద్ర ప్రసాద్,ఉప ప్రధాన అర్చకులు రంజీవస్వామి, ఆలయ పర్యవేక్షకులు సునీల్ కుమర్ గౌడ్,పరిశీలకులు అశోక్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ క్లబ్బుల ఆధ్వర్యంలో నోటుబుక్కు పెన్నులు పంపిణీ

**లయన్స్ క్లబ్ ఆఫ్ హయత్ నగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ సేవలు అభినందనీయం**

**కుంచకూరి యాదయ్య ఆర్థిక సహాయంతో 2000 నోటు బుక్స్ పెన్నులు పంపిణీ**







**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ హయత్ నగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల బచ్పన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో హయత్ నగర్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ కుంచకూరి యాదయ్య ఆర్థిక సహాయంతో దేవరకొండ పట్టణానికి చెందిన విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 320 ఈ లయన్ ఎం జె ఎఫ్ కెవి ప్రసాద్ ,ఫాస్ట్ గవర్నర్ గార్లపాటి జితేందర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో లయన్ క్లబ్ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి కోశాధికారి చిలుకూరి కాశీనాథ్ కలిసి మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని ప్రతి విద్యార్థి కామ తమ తమ స్థానాలలో ఎదిగిన తర్వాత లైన్స్ క్లబ్ లాంటి సంస్థలలో చేరి పేదలకు విద్యా వైద్యం ఆరోగ్యం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు చిన్నతనం నుండి విద్యార్థులకు సేవ ధర్మం గురించి ఉపాధ్యాయులు తెలియజేయాలని కోరారు. ప్రతి విద్యార్థుల్లో ఉన్న శక్తిని వెలికి తీయడం కోసం కృషి చేయాలని తెలిపారు లయన్స్ క్లబ్ 120 సంవత్సరాలుగా ఏకతాటిగా ఒకే ఎజెండాతో పని చేస్తుందని తెలిపారు ప్రపంచంలో ఎలాంటి విపత్తులు వచ్చిన లయన్స్ క్లబ్ తన వంతుగా మందులు ఆహారం దుస్తులు అందజేస్తుందని తెలిపారు ఇటీవల నేపాల్ లో వరదలు వస్తే వారిని ఆదుకోవడం కోసం లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు .

**ఉపాధ్యాయులను సన్మానించిన లయన్స్ క్లబ్బులు**

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని వారోత్సవాలలో భాగంగా దేవరకొండ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బచ్పన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ లోని ఉపాధ్యాయులను ఘనంగా శాలువలతో సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధనతో పాటు విలువలను నేర్పిస్తారని తెలిపారు తాము సైతం దేవరకొండ పట్టణంలోని పాఠశాలల్లో చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడినట్లు తెలిపారు. ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరు గౌరవించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బచ్పన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ చైర్మన్ ఇల్లెందుల శ్రవణ్ కుమార్, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, హయత్నగర్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ కుంచకూరి యాదయ్య, వనపర్తి మురళి జి. విజయలక్ష్మి ,వనపర్తి రూప, వనపర్తి రమేష్, కే. శ్రీధర్, సముద్రాల ప్రభాకర్, డాక్టర్ పి జె సామ్ సన్, కడారి బలరాం యాదవ్ ,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తున్నాం పచ్చిపాల వెంకన్న యాదవ్**

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 9**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉంటూ దళిత సామాజిక వర్గానిది చెందిన గౌరవ స్పీకర్ పై బాధ్యతారహితంగా మాట్లాడడం బిఆర్ ఎస్ పార్టీ అహంకారానికి నిదర్శనం దళిత నాయకత్వాన్ని రాజ్యాంగ వ్యవస్థను గౌరవించడం చేతకాక ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటు ఎమ్మెల్సీ తాత మధు వెంటనే తన వ్యాఖ్యలను వసంహరించుకొని స్పీకర్ కు మరియు దళిత సమాజానికి బేసరత్తుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు వ్యవహరించి నా కాంగ్రెస్ పార్టీ తరఫున తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు ప్రజాస్వామ్య వ్యవస్థలో



రాజ్యాంగబద్ధమైన పదవులను గౌరవించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని రాజకీయ విమర్శలు హద్దులు దాటకుండా బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మండల నాయకులు మరియు జిల్లా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మండల సేవాదళ్ అధ్యక్షులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కెవిపిఎస్ జిల్లాకార్యదర్శి కోట గోపి కుటుంబాన్ని పరామర్శించిన స్కైలాబ్ బాబు.

**కుల రహిత సమాజ స్థాపన కోసం కొడుకుని అంకితం చేసిన కామ్రేడ్ కోట బక్కయ్య ధన్యజీవి.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 08**



మునగాల :మండల పరిధిలోని నర్సింహుల గూడెం గ్రామానికి చెందినటువంటి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి తండ్రి కోట బక్కయ్య గారు అనారోగ్యంతో నిన్న ఏడో తేదీన ఉదయం తెల్లవారుజామున 5 గంటలకి మరణించడంతో ఈరోజు వారి కుటుంబాన్ని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు మరియు జిల్లా బృందం సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా బక్కయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట బక్కయ్య గారు ఏడుపదుల వయసులో ఈరోజు ఆ కుటుంబాన్ని వదిలి వెళ్లారనీ అన్నారు.తన కుమారుడైనటువంటి కోట గోపిని విద్యార్థి ఉద్యమంలోనే అట్టడుగు పేదల కోసం దళితుల కోసం వాళ్ళ జీవితాల్లో విముక్తి సాధించటం కోసం కొడుకుని అంకితం ఇచ్చినటువంటి మహాయోధుడు కోటబక్కయ్య గారనీ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో తమ కోసం ఎన్ని ఆస్తులు కూడా పెట్టుకున్నామనీ, ఏమి సాధించామనీ ఏమి లాభం వచ్చిందనీ ప్రజలంతా చూసేటువంటి రోజులు నడుస్తున్న సందర్భంలో రాజకీయాల్లో స్వార్థం పెరిగి విస్తృతంగా డబ్బు సంపాదనే మార్గంగా ఉన్నటువంటి ఈ రోజులలో జీవితాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసేటువంటి ఒక సుశిక్షుడైనటువంటి నాయకుడిని ఈ సమాజానికి అందించినటువంటి కోట బక్కయ్య గారు ధన్యజీవి అని అన్నారు. అలాంటి అనేకమంది తల్లిదండ్రులు అనేకమంది కార్యకర్తలను ఈ సమాజానికి అంకితం చేసిన వారు ఉన్నారనీ తెలిపారు. బక్కయ్య గారు వ్యవసాయ కూలీ అయినప్పటికీ ఈ సమాజంలో కొనసాగుతున్న అంతరాలను చెరిపేయడం కోసం కొడుకు పని చేస్తున్నటువంటి సందర్భంలో తనకు అండదండలుగా ఉన్నాడని అన్నారు. అతనికి గతంలో జబ్బు చేసినటువంటి సందర్భంలో హైదరాబాదులో హాస్పిటల్లో చేర్చి తండ్రిని కాపాడుకోవడం కోసం తీవ్ర ప్రయత్నం చేశాడని అన్నారు. ఇటీవల నెల రోజులుగా అనారోగ్యంతో ఉన్న తన తండ్రిని కాపాడుకోవడం కోసం డబ్బులు సైతం లెక్కచేయకుండా అనేక విధాలుగా ప్రయత్నాలు చేసిన తండ్రి ప్రాణం దక్కించుకోలేకపోయానని అన్నారు. తల్లిదండ్రులను ఎలా చూసుకోవాలో నేటి తరం కుమారులకు గోపి ఆదర్శంగా ఉన్నాడని అన్నారు. తండ్రిని బ్రతికించుకోవడం కోసం శతవిధాల ప్రయత్నించి డబ్బులు సైతం లెక్కచేయకుండా వైద్యం కోసం ఖర్చు చేసినప్పటికీ శరీరం వైద్యానికి సహకరించక తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు. తన తండ్రిని బ్రతికించుకోవడం కోసం తుదకంటూ విశ్వప్రయత్నం చేసిన కోట గోపి ఈ సమాజానికి ఆదర్శనీయుడని పేర్కొన్నారు. తల్లిదండ్రులను ఎలా చూసుకోవాలో అనారోగ్యానికి గురైనప్పుడు ఎలా బాగు చేసుకోవాలో కోట గోపీని చూసి నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కోట బక్కయ్య మృతి పట్ల కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ తరఫున గోపి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతిని ప్రకటించారు, ఈకార్యక్రమంలో,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మరియు నాగేశ్వరరావు,కెవిపిఎస్ రాష్ట్ర కమిటీసభ్యులు రెమిడాల పరుషరాములు,కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి టేకుల సుధాకర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, డి దుర్గారావు, ఇరుగు రమణ, నాయకులు వెంకటేశ్వర్లు,గోపి,సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం మహాదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ జోన్ చైర్మన్ లయన్ గాజుల ఉషారాణి, గాజుల రాజేష్ గార్ల కుమారుడు కీ. శే. అభినవ్ రాజ్ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. డిస్టిక్ 320 ఈ గవర్నర్ లయన్ పి ఎం జె ఎఫ్ కె.వి.ప్రసాద్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా మరణించిన అభినవ్ రాజ్ నేత్రాలను తండ్రి రాజేష్ కోరిక మేరకు గవర్నర్ ఆధ్వర్యంలో ఐ బాల్స్ ను సేకరించడం జరిగినది. ఇద్దరి జీవితాలలో వెలుగు నింపడానికి రాజేష్ చేసిన అత్యున్నతమైన సేవా కార్యక్రమానికి గవర్నర్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ అధ్యక్షులు గుద్దేటి జంగయ్య, కార్యవర్గ సభ్యులు మరియు సభ్యులు అభినందన తెలియజేయడం జరిగినది



# ఎమ్.ఈ.ఎఫ్.జాతీయ కోర్ కమిటీఉపాధ్యక్షుడిగా డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ ఎన్నిక

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 08**



మునగాల:మాదిగ ఉద్యోగ సమైక్య జాతీయ కోర్ కమిటీ ఉపాధ్యక్షుడిగా మునగాల మండలం విజయరాఘవపురం గ్రామానికి చెందిన డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు,ను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థి దశ నుంచే మాదిగ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు 1995లో ఉమ్మడి నల్గొండ జిల్లా మాదిగ విద్యార్థి సంఘం జిల్లా సహ కన్వీనర్గా, 1996లో ఉస్మానియా విశ్వవిద్యాలయ మాదిగ విద్యార్థి సమాఖ్య కన్వీనర్గా పనిచేశారు. 1998లో ఉపాధ్యాయుడిగా నియమితులైన అనంతరం మాదిగ ఉద్యోగ సంఘంలో కోదాడ నియోజకవర్గ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.

అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా మాదిగ ఉద్యోగ సంఘం సంయుక్త కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాదిగ ఉద్యోగ సంఘం సంయుక్త కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు. 2021 నుంచి ఇటీవల వరకు మాదిగ ఉద్యోగ సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు.

మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 33 సంవత్సరాలుగా మాదిగ జాతి కోసం నిబద్ధతతో పనిచేస్తూ, వర్గీకరణ ఉద్యమంలో విద్యార్థిగా, ఉద్యోగిగా చేసిన కృషికి గుర్తింపుగా జాతీయ కోర్ కమిటీ ఉపాధ్యక్ష పదవి లభించిందని తెలిపారు.

ఈసందర్భంగా డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గత 33 సంవత్సరాలుగా మాదిగ జాతి సేవకు గుర్తింపుగా మందకృష్ణ మాదిగ అప్పగించిన ఈ బాధ్యతను గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,వారు ఆశించిన విధంగా బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

# ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుకు.. పరిష్కారం లేదా..

**అక్రమంగా చెరువు నీళ్ళు తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోరా**

**మండల స్థాయి రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల చర్యలేవి**

**మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 08**

మునగాల:మండల పరిధిలోనికలకోవ గ్రామంలో.. 24.8.2026 రోజున. ప్రజావాణి. జిల్లా కలెక్టర్ గారికి.. కొంతమంది. వ్యక్తులు.. కలకోవ గ్రామ ఊర చెరువు నుండి... ఇన్ లీగల్ గా... మోటర్లు పెట్టి పైపు లైన్ ద్వారా. చెరువు ఆయకట్టుకు సంబంధం లేని వ్యక్తులు.. నీళ్లు తరలిస్తుంటే... అట్టి విషయం గురించి... గ్రామఉపసర్పంచి. వార్డు మెంబర్లు.. రైతులు.. సంతకాలతో కూడినదరఖాస్తు... ఇవ్వటం జరిగింది... అట్టి దరఖాస్తు.. ఇరిగేషన్ అధికారులకు.రెవిన్యూ అధికారులను..ఆదేశిస్తూ.. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరినారు... కానీ.. మునగాల మండల స్థాయి రెవిన్యూ అధికారులు... ఇరిగేషన్ అధికారులు... కలెక్టర్ ఆదేశాలను... చెత్త బుట్టలో వేసినట్టుగా... కనపడుతుంది... కనీసం ఫీల్డ్ మీదికి వచ్చి... చూసిన పరిస్థితి లేదు... ఇలాంటి నిర్లక్ష్య అధికారుల వైఖరిపై... చట్టపరమైనచర్యలు తీసుకోవాలని... చట్ట వ్యతిరేక. పద్ధతుల్లో... చెరువు నీళ్ళు తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీనాయకులు గ్రామఅభివృద్ధి కమిటీమాజీ మెంబర్ మండవ చంద్రయ్య, పేపర్ ప్రకటన ద్వారాకోరారు.



తేది. 24-08-2026

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారికి
నమస్కరించి చేయు మనవి.

# ఆదర్శ కమ్యూనిస్టు కోటబక్కయ్య

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి కుటుంబాన్ని పరామర్శించిన**

**రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 08

మునగాల:తుది శ్వాస విడిచే వరకు మార్క్సిస్టు పార్టీని వీడని నిరాడంబర జీవి కామ్రేడ్ కోట బక్కయ్య. అని రైతుసంఘం రాష్ట్రకమిటీసభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో కోట బక్కయ్య గారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, ఈసందర్భంగావారు మాట్లాడుతూ,నరసింహుల గూడెం గ్రామంలో మొదటినుండి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ,ప్రజాసంఘాలను నిర్మాణం చేయటంలో అందే వేసిన చెయ్యి ఆ గ్రామంలో అనేక పోరాటాలు చేసి ఎన్నో నిర్బంధాలనుఎదుర్కొని పేద ప్రజల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలు చేసి ఎర్రజెండాను నిలబెట్టిన ఘనత వారికే దక్కిందని వారన్నారు. వారి పోరాటాలను నెమర వేసుకుంటూ భవిష్యత్తులో యువత వారికి ఆదర్శంగా నిలబడాలని ఆ గ్రామ అమరవీరుల వారసత్వాన్ని నిలబెట్టేందుకు రాబోయే రోజుల్లో చుట్టుపక్క గ్రామాలలో ఎర్రగడ్డ ఎగరవేషెందుకు సంసిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో వారి కుమారుడు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు షేక్ సైదా, సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలుషేక్ ఖాజాబీ కోట సృజన సోమ పంగు వెంకన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




# కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం కేంద్రానికి చెందిన యూసుఫ్ భార్య పర్వీన్ బేగం అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి యూసుఫ్ భార్య పర్వీన్ బేగం కి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 3,00,000/- రూపాయలు ఎల్. ఓ. సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి పర్వీన్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.





VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.12277/CMRF-LOC/2026, Dated:07-09-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

... KAMAREDDY to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.3,00,000/-(Rupees Three Lakh Only) to undergo ANY OTHER AILMENT WHICH REQUIRES ADMISSION AND IMMEDIATE ATTENTION.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI MOHAMMED ALI SHABBIR,
ADVISOR TO GOVERNMENT

Copy to:
PARVEEN BEGUM,
W/O YOUSUF,
H.NO 9-49, BHIKNOOR VILLAGE AND MANDAL,
KAMAREDDY DISTRICT, KAMAREDDY

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసన జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఆందోళన నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కమాన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకుడు ముజీబుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని, రైతులు, యువత, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు మందగించాయని, ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వెంటనే మార్చాలని, ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు.



# 5 వేల బైకులు.. 11 వేల మందితో దేవరకొండ దద్దరిల్లింది!





**1000 రోజుల ప్రజాపాలన పూర్తి చేసిన సందర్భంగా ప్రజా వికాస ర్యాలీ**

**కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలే సాక్ష్యం**

**వెయ్యి రోజుల అభివృద్ధిని ప్రజల ముందుంచాం**

**ఎమ్మెల్యే బాలు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా వికాస ర్యాలీ విజయవంతంగా జరిగింది. దేవరకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (మార్కెట్ యార్డు) నుంచి బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన భారీ ర్యాలీలో 5 వేల బైకులు, 11 వేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. భారీ జనసందోహంతో దేవరకొండ పట్టణం కాంగ్రెస్ శ్రేణుల నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూదేవరకొండలో కనిపించిన ఈ జనసంద్రం కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలు ఇచ్చిన మద్దతుకు నిదర్శనం. ఇది కేవలం బైక్ ర్యాలీ కాదు.. వెయ్యి రోజుల పాలనలో చేసిన అభివృద్ధికి ప్రజల ముందుంచిన అభివృద్ధి నివేదిక. మా దగ్గర మాటలు మాత్రమే కాదు.. పనులు, గణాంకాలు, రికార్డులు ఉన్నాయి అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో రూ.369 కోట్ల రైతు రుణమాఫీ జరిగిందని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామని చెప్పారు.
నియోజకవర్గంలో లి15 వేల కొత్త రేషన్ కార్డులు అందించామని, ప్రతి యూనిట్‌కు నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే లి32,127 కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతోందని, దాదాపు 3 వేల ఇందిరమ్మ ఇళ్లు పూర్తయి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ కు ప్రజలే బైబై చెప్పారుగత బి ఆర్ ఎస్ పాలనపై బాలు నాయక్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు చేసిన పనులపై సమాధానం చెప్పాలి. కేసీఆర్ ప్రజల మధ్య ఉండాల్సింది పోయి ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. కేటీఆర్, హరీష్ రావులు గాలి మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు" అని అన్నారు.దళితులకు మూడెకరాల భూమి ఏమైంది? ప్రతి ఇంటికి ఉద్యోగం ఏమైంది? డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఎక్కడ? గతంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు?"లి అని ప్రశ్నించారు.చేసిన పనికి కీర్తి రావాలి.. చేయని పనికి కీర్తి అడగొద్దులి"ఎవరి హయాంలో ఏ పని జరిగిందో జీవోలు, శాంక్షన్లు, రికార్డులు చెబుతాయి. మాటలతో చరిత్ర మార్చలేరు. చేసిన పనికి కీర్తి రావాలి.. చేయని పనికి కీర్తి అడగకూడదు" అని బాలు నాయక్ అన్నారు.వెయ్యి రోజుల పాలన అంటే క్యాలెండర్‌లో ఒక సంఖ్య కాదు.. ప్రజల జీవితాల్లో కనిపిస్తున్న మార్పు. గతాన్ని రికార్డులతో చూద్దాం.. వర్తమానాన్ని పనులతో చూద్దాం.. భవిష్యత్తును ప్రణాళికతో నిర్మిద్దాం. అభివృద్ధి కాగితాలపై కాదు.. ప్రజల జీవితాల్లో కనిపించాలి అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం నాయకుల మర్యాదపూర్వక భేటీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నూతనంగా ఎన్నికైన జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిగాడ లక్ష్మీనర్సింహులు, కార్యదర్శి బొమ్మెర రాజయ్య, కోశాధికారి సబ్బని ధర్మపురి, పట్టణ అధ్యక్షులు సబ్బని కృష్ణహరిలు ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలి సంఘం అభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి నాయకులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామల బాల్‌నర్సయ్య, షాపా శివరామయ్య, దూస వెంకటస్వామి, నర్సింహాస్వామి, బండమీది రాజేశం, సామల రవి, బొమ్మెర భూమేష్, అల్వాల్ గోపాల్, చౌకి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు



# ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండించండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పోలీస్ స్టేషన్లోనే జరిగిన ఆశ వర్కర్ల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఇందిరా పార్కు ధర్నాకు బయలుదేరిన ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం నిర్ణయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరు నెల పిఆర్సి ఏరియర్స్ లేప్రసి సర్వే, పల్స్ పోలియో ,ఎలక్షన్ డ్యూటీ తదితర పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి, ఎన్ సి డి ఆన్లైన్ చేయించకూడదు, స్పూటం డబ్బాలు మోపించకూడదని,నాన్‌బీజ,గ్రాబీజ తదితర టార్గెట్స్ ను రద్దు చేయాలి, ఆదివారం పండుగలకు సెలవులు, సంవత్సరానికి 20 క్యాజువల్ సెలవులు, ఆరు నెల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు నిర్ణయించాలని,ఏఎన్ఎం +జీవీ పోస్టులలో ఆశలకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలి, డిమాండ్స్ అన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సెప్టెంబర్ 8న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనడానికి కామారెడ్డి జిల్లాలోని ఆశా కార్యకర్తలు బయలుదేరుతుంటే అక్రమంగా ఇండ్లల్లోకి వెళ్లి రాత్రి అర్ధరాత్రి రెండు, మూడు గంటల సమయంలో దౌర్జన్యంగా తీసుకురావడం పోలీస్ స్టేషన్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఆశా కార్యకర్తలైన జ్యోతి, కల్పన, మంజుల, శిరీష, లావణ్య, మంజుల తదితరులతో పాటు జిల్లావ్యాప్తంగా మొత్తం 400 మంది ఆశా కార్యకర్తలు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.



# డాక్టర్ కే. వనజ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ పట్టా ప్రధానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల--కామారెడ్డిలో జువాలజీ విభాగాధిపతి అయిన డాక్టర్ కే. వనజ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో పాల్గొని, గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 85 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్, ముఖ్య అతిథిగా భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ ఎల్లా పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా డాక్టర్ కే. వనజ గౌరవ డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. విద్యా మరియు పరిశోధనా రంగంలో డాక్టర్ కే. వనజ చేసిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి ప్రిన్సిపాల్ సి. శోభారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం డాక్టర్ కే. వనజను అభినందించి, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధం..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

ఉప సర్పంచ్ల హక్కుల కోసం శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నాయకులను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధం విరుద్ధమని ఉప సర్పంచ్ ల ఫోరం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు గిర్నార్ జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని ఉప సర్పంచ్ ల హక్కుల సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి మండమర్రి, రామకృష్ణాపూర్ నుంచి వెళ్తున్న సమయంలో పోలీసులు అరెస్ట్ చేసి నిర్బంధించడం అన్యాయం అన్నారు. తమ ప్రభుత్వం వద్ద ఏ వ్యక్తిగత ప్రయోజనాల కోసం, ఏ రాజకీయ లబ్ది కోసం వెళ్లడం లేదని గ్రామ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులుగా తమకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన కనీస హక్కుల కోసం మాత్రమే శాంతియుతంగా తమ గొంతును వినిపిస్తున్నారని అన్నారు. ఉప సర్పంచ్ లకు తగిన గౌరవ వేతనం కల్పించాలని, గ్రామ పంచాయతీలలో జాయింట్ చెక్ పవర్ కల్పించాలని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాల పై పేర్లను పొందుపరచాలని, గ్రామపంచాయతీ పాలనలో తగిన అధికారాలు, బాధ్యతలు ఇవ్వాలని, వార్డు సభ్యులకు కూడా తగిన గౌరవ వేతనం అందించాలని, ప్రజల చేత ఎన్నుకోబడిన ఉప సర్పంచ్ లకు ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని ప్రెస్ నోట్ లో డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్ లు దుర్గం శ్రీనివాస్, పోరెడ్డి మొండి, రాజన్న, ఎమ్మడి సతీష్, దుర్గం పోశం.



# దాబాను తలదన్నేలా కిరాణం షాప్ లో మందు విక్రయం

## పేరుకు కిరాణం షాపు అమ్మేది దొరికేది మద్యం

## గ్రామపంచాయతీ తీర్మానాన్ని లెక్కచేయని బెల్ట్ షాప్ యజమాని

## ముబారక్ పూర్ గ్రామ శివారులో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు






**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మండల పరిధిలోని ముబారక్ పూర్ గ్రామ శివారులలో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమం మద్యం అమ్మకాలు బెల్టు షాపుల దందా ప్రస్తుతం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పల్లెల్లో అధికారక వైన్ షాపులో లేకపోయినప్పటికీ కిరాణా దుకాణంలో పాన్ షాపులో హోటల్లు వేదికగా 24 గంటల మద్యం అందుబాటులో ఉంటూ ఏరులై పారుతుంది. కిరాణా కోటు చిన్నపాటి షాప్ లోపల మద్యం సీసాలు దాచిపెట్టి దర్జాగా అమ్ముతున్నారు. కొన్ని గ్రామాలలో కిరాణా దుకాణాల కంటే మద్యం దొరికే ఇండ్లు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.

అడ్డగోలు ధరల వసూలు చేస్తున్నారు. అక్రమ బెల్టు షాపులో ఒక్కొక్క క్వార్టర్ బాటిల్ పై 20నుండి 50 వరకు బీరు బాటిల్ పై 20 నుండి 50 వరకు అదనంగా వాసులు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. సమయంతో పనిలేని విక్రయాలు వైన్ షాపులకు నిర్దేశిత సమయాలు ఉన్నప్పటికీ పల్లెల్లో ఆక్రమ కేంద్రాల్లో తెల్లవారుజామున 5 గంటల నుంచి అమ్మకాలు మొదలై అర్ధరాత్రి దాటే వరకు కొనసాగుతున్నాయి.కూలి నాలి చేసుకునే పేదలు యువత ఈ మధ్యనికి బానిసలై సంపాదించిందంతా దీనికి తగలేస్తుండడంతో పచ్చని సంసారాల్లో గొడవలు జరిగి రోడ్డున పడుతున్నారు. అక్రమ మద్యం దందపై ఎక్సైజ్ శాఖ పోలీసులు అడపదడపా దాడులు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో శాశ్వత నియంత్రణ కరువైందని గ్రామీణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు అక్రమ మద్యం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహిళా ఎం.ఎల్.ఏ ల పై అసభ్య ప్రవర్తనకు చందనగర్ లో

# కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన.

### చందానగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మహిళలు కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న ఆందోళన

### ఎం.ఎల్.ఏ ల మీద ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ బొబ్బా నవతారెడ్డి..

**చందానగర్ నీలగిరి వార్త..**



అసెంబ్లీ సాక్షిగా సీనియర్ మహిళా శాసనసభ్యులు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు, నిరసనగా చందానగర్‌లో మహిళలు కదం తొక్కారు.ప్రభుత్వ తీరుని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం చందానగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకురాలు బొబ్బా నవతారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయం గుడ్డిది కాదు అని చాటేలా.. కళ్లకు నల్లటి గంతలు కట్టుకుని వినూత్న రీతిలో తమ నిరసన గళాన్ని వినిపించారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారా?ఈ సందర్భంగా బొబ్బా నవతారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న బాధ్యతాయుతమైన వ్యక్తి.. ఎంతో అనుభవం ఉన్న సీనియర్ మహిళా నేతలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను ఉద్దేశించి అసెంబ్లీలో చులకనగా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య. ఇది కేవలం ఆ ఇద్దరు నేతలకు జరిగిన అవమానం కాదు.. యావత్ తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానం. మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న గౌరవం ఏంటో సీఎం ప్రవర్తన తో బట్టబయలైందని ఆమె మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు నిలదీస్తుంటే సహనంతో సమాధానం చెప్పాల్సిన ముఖ్యమంత్రి, కక్షపూరితంగా వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికే చీకటి రోజని దుయ్యబట్టారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలి.కళ్లకు గంతలు కట్టుకుని నిలబడిన మహిళల ఆవేదనను ఈ ప్రభుత్వం అర్థం చేసుకోవాలని బొబ్బా వతారెడ్డి పేర్కొన్నారు. మహిళా నేతలను అవమానించేలా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి తన తప్పును తెలుసుకుని, తక్షణమే బేషరతుగా వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఎవరు మాట్లాడినా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. సీఎం స్పందించి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే, రానున్న రోజుల్లో మహిళలందరినీ ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వరలక్ష్మి,శభన,శరీన్, శోభ,రాధ,సీనియర్ నాయకులు కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి ,శ్రీకాంత్, సంగారెడ్డి ,రాజన్న ,రామకృష్ణ గౌడ్,అల్లఉద్దీన్,శివరాజ్,చందర్ రావు, గౌస్,అంజి,శేఖర్, స్థానిక మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా ఎమ్మెల్యేలకు అవమానం.. బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

### సీఎం బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలి: నవాబు పెట్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అంతమొల్ల. దయాకర్ రెడ్డి

### ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: నవాబుపేట్ మండల మహిళా అధ్యక్షురాలు

### బార్వాది మంజుల నరేందర్ రెడ్డి దయాకర్‌రెడ్డి



నవాబుపేట, : ఎక్మామిడి గ్రామంలో తమ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ. మహిళా ఎమ్మెల్యేలను అడ్డుకోవడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని బీఆర్ఎస్ పార్టీ నవాబుపేట మండల మహిళా అధ్యక్షురాలు బార్వాది మంజుల నరేందర్‌రెడ్డి అన్నారు. మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల జరిగిన వ్యవహారాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం, అరెస్టులకు పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు.

తెలంగాణ మహిళలందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నాం: మాజీ ఎంపీటీసీ. శ్రీవాణి పురుషోత్తం చారిఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్రంగా బాధ కలిగించిందన్నారు. ప్రజల తరఫున మాట్లాడుతున్న మహిళా ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా అడ్డుకోవడం సరికాదని అన్నారు. మహిళా ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ద్వారా వారి గొంతును అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి బాధ్యత వహించి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇది కేవలం ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంగా తాము భావించడం లేదని, తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ జరిన అవమానంగా భావిస్తున్నామని మంజుల అన్నారు. మహిళల గౌరవం, హక్కులు, ఆత్మగౌరవం కోసం బీఆర్ఎస్ మహిళా నాయకులు నిరంతరం పోరాటం చేస్తారని స్పష్టం చేశారు. మహిళా ప్రజాప్రతినిధులపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి బాధ్యత వహించి క్షమాపణ చెప్పే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మంజుల హెచ్చరించారు.బీఆర్ఎస్ పార్టీ నవాబుపేట మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఇంతకాలం గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని అన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు ప్రాధాన్యత ఇస్తోందని దయాకర్‌రెడ్డి విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు, ప్రజాప్రతినిధుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది



కాదన్నారు.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కావలి రాజు,సోషల్ మీడియా నవాబుపేట అధ్యక్షులు తలారి శేఖర్,నాయకులు వార్డు నంబర్ ముక్కు రాధిక గోపాల్, పత్తి సౌమ్య రాజు, మౌనిక సాయి రెడ్డి , రవి, యూనిస్‌ఖాన్, తయార్, సాజిద్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పరిపాలన ప్రజలకు నెరవేర్చింది ఏమీ లేదు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన

### నవాబు పెట్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై బి ఆర్ ఎస్. చేపట్టిన 7 రోజుల కదనభేరి కార్యక్రమంలో భాగంగా నేడు నవాబుపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అనంతరం రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు సమర్పించి, ప్రజా సమస్యలపై పోరాడుతున్న బి ఆర్ ఎస్.నాయకులపై పెడుతున్న అక్రమ కేసులు, అరెస్టులను నిరసిస్తూ నివేదించారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్, ఎస్సీ. సెల్ అధ్యక్షులు కావలి రాజు, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,రైతు సంఘ అధ్యక్షులు మల్లేశం, సోషల్ మీడియా అధ్యక్షులు తలారి శేఖర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్,సోషల్ మీడియా కన్వీనర్ కుమార్, కెసిఆర్ సేవ దళ్ అధ్యక్షులు మాణిక్య రెడ్డి,గోవర్ధన్,ఏక్ మామిడి బి ఆర్ ఎస్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొవ్వూరులో జనసేన ఇంచార్జి టీవీ రామారావు జన్మదిన వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు జన్మదిన వేడుకలు మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా జరిగాయి. కొవ్వూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల సమక్షంలో టీవీఆర్ కేక్ కట్ చేశారు అనంతరం నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి విచ్చేసిన పార్టీ నాయకులు మరియు జనసైనికులు ఆయనకు ఘనంగా పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పలువురు జనసేననాయకులు మాట్లాడుతూ, ప్రజలక్ష్యాల సాధనే ధ్యేయంగా అడుగులు వేస్తున్న టీవీ రామారావు భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదుగాలని, ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజాసేవను మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషిని కొనియాడుతూ, ఆయన నాయకత్వం నియోజకవర్గంలో మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, వీర మహిళలు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాలుపంచుకున్నారు.





# డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం చేస్తున్నది

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

**నీలగిరి వార్త..**

టీడీపీ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్నది 100 శాతం దుష్ప్రచారమేనని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ ఈ తరహా డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపిందని ఆయన ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. క ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై కూడా అక్రమాలు జరిగాయంటూ ఒక పత్రికను అడ్డుపెట్టుకుని విష ప్రచారం చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన నియోజకవర్గంలోని ఇద్దరు అక్కాచెల్లెళ్ల ఉదంతాన్ని ఆయన ఉదహరించారు. సొంత ఇల్లు కూడా లేక అద్దె ఇంట్లో ఉంటున్న ఆ యువతులు కష్టపడి చదివి డీఎస్సీలో ఉద్యోగాలు సాధించారని, వారిలో ఒకరు 2019లో కేవలం ఒక్క మార్కు తేడాతో ఉద్యోగం కోల్పోయారని తెలిపారు. ఐదేళ్ల తర్వాత వారి కల నెరవేరితే, వారి మెరిట్‌ను కూడా ప్రశ్నిస్తూ వైసీపీ నేతలు అవమానించడం బాధాకరమన్నారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు గతంలో యువత జీవితాలతో ఆడుకున్నారని ఆరోపించారు. గతంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో చేసిన తరహాలోనే ఇప్పుడు డీఎస్సీ అభ్యర్థులపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవా కరపత్రం విడుదల చేసిన వనం సుధాకర్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

సెప్టెంబర్ 10 నుండి 17 వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలను యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ తెలిపారు. ముజఫర్ అహ్మద్ నగర్ లో గల పార్టీ కార్యాలయంలో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశానికి హాజరై కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడుతూ..భూమి భుక్తి, విముక్తి వెట్టి చాకిరీ విముక్తి కోసం, జాగీరు దారుల, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు కోసం లేవి గల్లాలకు వ్యతిరేకంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని అన్నారు.కుల, మతాలకు అతీతంగా అశేష ప్రజా త్యాగాలతో సాగింది అని ఈ పోరాటం లో నాలుగు వేల మంది తెలంగాణ బిడ్డలు వీరమరణం పొందారు అని మూడువేల గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయి అని, 10 లక్షల ఎకరాల భూమి ప్రజలకు సాధించి పెట్టింది అని అంతటి మహత్తర పోరాట వారోత్సవం ను సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు యంసిపిఐ(యు) - ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని సమావేశం నిర్ణయించినట్లు తెలియజేశారు. కార్యక్రమం లో బాగంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ప్రారంభ సభను సెప్టెంబర్ 10 వ తేదీన హైదరాబాద్ బాగ్ లింగం పల్లి ఓంకార్ భవన్,బి.యన్ హాల్ లో ఉదయం 11 గంల నుంచి జరగనుందని తెలియజేశారు.సెప్టెంబర్ 11నుంచి 16 వరకు గ్రామ, మండల,డివిజన్ కేంద్రాల్లో నిర్వహించి సెప్టెంబర్ 17 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని జిల్లాల కేంద్రం లో జరుపుతున్నట్లు తెలియజేశారు. వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోవటం వారసత్వ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షనా జరిగిన ఈ సమావేశంలో కుంభం సుకన్య, వి తుకారాం నాయక్,కర్ర దానయ్య,అంగడి పుష్ప,జి శివాని, జి లలిత, కన్నా శ్రీనివాస్, డి రంగస్వామి,బి.కే నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఉన్నత లక్ష్యాలతో మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు తెలిపిన

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిపేట మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, రామయ్య గూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి సాంఘిక శాస్త్రం బోధిస్తున్న తరగతిని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రాథమిక హక్కులు, విధులపై విద్యార్థినీలను అడిగి సమాధానము రాబట్టారు. విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని ఆదిశగా విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యనభ్యసించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరికి లక్ష్యం అనేది గొప్పగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. విద్యతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుకునే విధంగా వ్యాయామం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యకరమైన శరీరంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా అవసరమని ఆయన అన్నారు. విద్యార్థులకు గత సిలబస్ పై కూడా అప్పుడప్పుడు సమీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ముందుగా భోజనశాల, స్టోర్, వంటగదులను లను సందర్శించి మధ్యాహ్న భోజనానికి సిద్ధం చేసిన వంటకాలను పరిశీలించారు. అనంతరం రామయ్య గూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన క్రమంలో ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్యంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి మరమత్తు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఆసుపత్రిలో త్రాగునీటి కోసం ఆర్.ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఆసుపత్రి స్థలంలో కబ్జాలకు గురికాకుండా ఆవరణ చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జెడ్పి సీఈఓ సుధీర్, డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సౌమ్యలు ఉన్నారు.



# ఆశాలకు రూ,18000/- వేల వేతనం ఇవ్వకుంటే రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ కి, రాబోవు ఎన్నికల్లో గుణపాఠం తప్పనిసరి





## బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య హెచ్చరించారు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నేడు ఆశా కార్మికులకు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ,బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షులు టైగర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆశా కార్మికులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఆశా వర్కర్స్ కి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ,రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు 18,000 ఫిక్స్ వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ప్రభుత్వ పథకాలన్నీ ఆశలకు వర్తింప చేస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, హామీ ఇచ్చారనీ , వీటన్నిటిని 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, నేటికీ 1000 రోజులు దాటినప్పటికీ అమలు చేయకుండా మొండిగా వ్యవహరిస్తున్నారని కృష్ణయ్య విమర్శించారు, రోజురోజుకు మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, స్కూలు ఫీజులు, కూరగాయల ధరలు, రేషన్ ధరలు, ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రభుత్వ ఇచ్చే 10,000/ రూ ,జీతంతో ఆశా కార్మికులు ఎలా? బతుకుతారని ,కృష్ణయ్య ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,గత మూడు సంవత్సరాలుగా అనేక ఆందోళన ,పోరాటాలు, చేస్తున్న ,కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి చీమకుట్టినట్టు అయిన లేదని కృష్ణయ్య విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలన, సాగిస్తుందని ,పోలీసు రాజ్యం నడుస్తుందని, ప్రశ్నిస్తే దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడం, జరుగుతుందని ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రేవంత్ రెడ్డి కూని చేస్తున్నాడని, విమర్శించారు. కార్మిక వర్గానికి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ,కృష్ణయ్య విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆశాలకు, కార్మిక వర్గానికి ,ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ,లేదంటే బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో ఉద్యోగ, కార్మిక ,సమస్యలపై ,పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ,ఆందోళన-పోరాటాలు చేపడుతామని, హెచ్చరించారు. అనంతరం ఆశా వర్కర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ లేనందున ,జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గారికి, అలాగే డిఎం అండ్ హెచ్ ఓ ్, గారికి, వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికారుల దృష్టికి ఆశా కార్మికుల సమస్యలను తీసుకెళ్లడం జరిగింది. జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు, మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి కే, అనిత, జిల్లా నాయకురాలు జమున ,విజయలక్ష్మి, జ్యోతి, శ్యామల, జయసుధ, సుమలత, శ్రావణి ,అనూష, వై. జ్యోతి, భాగ్యలక్ష్మి ,లక్ష్మి ,అనిత, మంగమ్మ ,మంజుల ,లలిత, మరియు పెద్ద ఎత్తున జిల్లా నుండి వచ్చిన వందలాదిమంది ఆశా కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు మబ్బు మాణిక్యం జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్న

## మిత్రులు. మహిపాల్ రెడ్డి. గౌండ్ల చంద్రశేఖర్ గౌడ్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



కేశవ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ మబ్బు పావని మాణిక్యం జన్మదిన వేడుకలు ఘనంగా గ్రామంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ మిత్రులు గౌండ్ల చంద్రశేఖర్ గౌడ్ మహిపాల్ రెడ్డి. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సర్పంచ్ మబ్బు పావని మాణిక్యం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ మబ్బు పావని మాణిక్యం ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు రాబోయే రోజులు రాజకీయాలు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పదవులు సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ చైర్మన్. గీతా సింగ్ రాథోడ్. నారెగూడెం అశోక్ రెడ్డి,విజయ్. మిత్రులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.



# సీఎం రేవంత్ రెడ్డికి మహిళల ఉసురు తప్పక తగులుతుంది

## కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అసెంబ్లీ వద్ద మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని, సీఎం రేవంత్ రెడ్డికి మహిళల ఉసురు తప్పక తగులుతుందని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం కామారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.
పట్టణంలోని రైల్వే కమాన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఆ తర్వాత ఒక్కసారిగా రైల్వే కమాన్ పైకి ఎక్కి బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాదాపు 20 నిమిషాల పాటు కమాన్?పై నిరసన కొనసాగడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. నిరసన విరమించక పోవడంతో పోలీసులు మాజీ ఎమ్మెల్యేను బలవంతంగా లేపి ఆయన కారులో ఎక్కించి ఇంటికి పంపే ప్రయత్నం చేశారు. దీన్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. కారు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు కార్యకర్తలను పక్కకు తప్పించి కారును అక్కడి నుంచి పంపించారు.గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. 420 హామీలను ప్రశ్నించేందుకు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి వెళితే అడ్డుకోవడం దారుణమన్నారు. ఓట్ల కోసమే కాంగ్రెస్ మోసపూరిత, అలవికాని హామీలు ఇచ్చిందని విమర్శించారు. ఒక మహిళా ఎమ్మెల్యే చీర లాగడం, మరో మహిళా ఎమ్మెల్యే గొంతు పట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ ఇచ్చే గౌరవం ఇదేనా అని నిలదీశారు. బాధ్యులైన పోలీసులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ముజీబోద్దీన్, మున్సిపల్ వైస్ ఛైర్?పర్సన్? కాసర్ల గోదావరి స్వామి, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



# కొవ్వూరులో జనసేన ఇంచార్జి టీవీ రామారావు జన్మదిన వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి

కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు జన్మదిన వేడుకలు మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా జరిగాయి. కొవ్వూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల సమక్షంలో టీవీఆర్ కేక్ కట్ చేశారు అనంతరం నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి విచ్చేసిన పార్టీ నాయకులు మరియు జనసైనికులు ఆయనకు ఘనంగా పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పలువురు జనసేననాయకులు మాట్లాడుతూ, ప్రజలక్ష్యాల సాధనే ధ్యేయంగా అడుగులు వేస్తున్న టీవీ రామారావు భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదుగాలని, ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజాసేవను మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషిని కొనియాడుతూ, ఆయన నాయకత్వం నియోజకవర్గంలో మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, వీర మహిళలు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాలుపంచుకున్నారు.



# వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి సిఐ విశ్వం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు పట్టణంలో ఈ నెల 14న జరగనున్న వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వినాయక మండపాల అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.కొవ్వూరు పట్టణ సీఐ పి. విశ్వం ఆధ్వర్యంలో మున్సిపల్, ఎలక్ట్రికల్, అగ్నిమాపక శాఖల అధికారులు మంగళవారం పట్టణ పరిధిలోని వివిధ వినాయక మండపాలను సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా పండుగ ఏర్పాట్లు, తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలపై మండపాల కమిటీ సభ్యులతో సీఐ విశ్వం పలు కీలక అంశాలపై చర్చించి, నిబంధనల అమలుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ విశ్వం మాట్లాడుతూ, చవితి మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. మండపాల నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక శాఖ సూచించిన మార్గదర్శకాలను కమిటీ సభ్యులు విధిగా అనుసరించాలని తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య, సురక్షితమైన వాతావరణంలో పండుగను జరుపుకునేందుకు కమిటీ సభ్యులంతా అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జాతీయ వినియోగదారుల సమాఖ్య జాతీయ సదస్సు కార్యక్రమం.

### వివిధ రాష్ట్రాల బాధ్యులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహారాష్ట్ర విదర్భ జిల్లా మహాత్మా గాంధీ కుటీరంలో వినియోగదారుల సమైక్య జాతీయ సదస్సు ను మంగళవారం జరిగింది. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల బాధ్యులు పాల్గొనగా దక్షిణాది రాష్ట్రాల సమైక్య చైర్మన్ మొగిలిచర్ల సుదర్శన్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన ప్రసంగిస్తూ, దేశంలోనీ దాదాపు అన్ని రాష్ట్రాల్లో వినియోగదారుల చట్టం అమలు చెయ్యడం లో పూర్తిగా విఫలమయ్యాయని , గతంలో వినియోగదారుల రక్షణ చట్టం 1986 అనుసరించి మండల, తాలూకా, జిల్లా రాష్ట్ర స్థాయిల్లో ఫుడ్ అడ్వైజరీ, కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్, ప్రైస్ రెగ్యులేటరీ కమిటీల ద్వారా ప్రతి రెండు నెలలకు ఒకసారి అధికారులు, ప్రజాప్రతినిధులు, వినియోగ సంఘాల ప్రతినిధులు మరియు వ్యాపార ప్రతినిధులు ఒకే అధికారిక వేదిక గా సమస్యలపై చర్చించి తక్షణ పరిష్కార మార్గాలు చూపేవారనీ,గత దశాబ్ద కాలంగా అవి కుంటుపడి విపరీత ఆహార కల్తీ, తుకాల మోసం, సేవల్లో నిర్లక్ష్యం లాంటి సమస్యలు విజృంభించి వినియోగదారుల జీవన విధానాన్ని విధ్వంసం చేస్తున్నాయని అన్నారు . అందువల్ల జాతీయ సమాఖ్య కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి చట్టం అమలు కోసం అన్ని రాష్ట్రాల్లో విధిగా చర్యలు తీసుకోవాలన్నారు, జాతీయ చైర్మన్ విక్యాత్ శేనోయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ నాయకులు, దేవేంద్ర తివారి, విజయ్ బైస్, మాధురి చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.




## నాణ్యతతో కూడిన అభివృద్ధే లక్ష్యం.

### పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి.

### జిడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో పూర్తయిన అభివృద్ధి పనులను, బిల్లుల చెల్లింపుల నిమిత్తం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ముందుగా 49వ డివిజన్‌లోని రెవెన్యూ కాలనీ, ప్రకాశరెడ్డిపేట ప్రాంతాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, మురుగు కాలువలను పరిశీలించారు. అనంతరం 22వ డివిజన్‌లోని పోచమ్మ మైదాన్, 21వ డివిజన్ ఎల్బీనగర్, 36వ డివిజన్‌లోని చింతల్, 38వ డివిజన్‌లోని ఖిలా వరంగల్ ప్రాంతాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి పైప్‌లైన్‌ల నిర్మాణ పనుల నాణ్యతను కమిషనర్ పరిశీలించారు. పోచమ్మ మైదాన్‌లో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను కూడా పరిశీలించి, నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, పనుల పూర్తికి ముందు అధికారులు క్షేత్రస్థాయిలో నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని కమిషనర్ సూచించారు. ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.కమిషనర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, సంతోష్ బాబు, డీఈలు, ఏఈలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## కామర్స్ విభాగాధిపతిగా మాదాసి కనకయ్య బాధ్యతల స్వీకరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త .

హనుమకొండ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామర్స్ విభాగాధిపతిగా డాక్టర్ మాదాసి కనకయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 8న ఉదయం 11:30 గంటలకు ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బిక్షపతి ఆధ్వర్యంలో అధ్యాపకులు డాక్టర్ మాదాసి కనకయ్యను పుష్పగుచ్ఛాలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కామర్స్ విభాగ అధ్యాపకులు డాక్టర్ స్వామి, డాక్టర్ ఈ. రాజు, డాక్టర్ భక్కి శ్రీనివాస్, డాక్టర్ సురేష్, డాక్టర్ రమేష్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సరిత, డాక్టర్ తిరునగరి శేషు, డాక్టర్ పుల్ల రమేష్, డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ హరికుమార్, డాక్టర్ శారద, డాక్టర్ శివకుమారి, డాక్టర్ చందర్, డాక్టర్ సదానందం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా పాల్గొని నూతన విభాగాధిపతికి శుభాకాంక్షలు తెలిపారు.



# గోదావరి, సాగర్ జలాలను త్రాగునీటి అవసరాలకు వినియోగించాలి

### జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహంపై నిరంతరం అప్రమత్తం గా ఉండాలి

### పల్లెగూడెం ఎన్ఎస్పి కాలువ పునరుద్ధరణ పనులు, వి.వి. పాలెం డీప్‌కట్ జలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబరు 8:

సాగర్, గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతతో కాపాడుకోవాలని, రైతులు నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం ఎన్ఎస్పీ కాల్వ లింకు కెనాల్ పునరుద్ధరణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగర్ జలాల ప్రవాహాన్ని పరిశీలించి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువుకు నీటి సరఫరా జరిగే కాలువ, తూము మరమ్మత్తు పనుల పై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలువ పరిస్థితి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువు వరకు ఉన్న దూరం, నీటి సాఫీగా ప్రవహించేందుకు అనువైన పరిస్థితులు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరితగతిన కాలువ, తూము పునరుద్ధరణ పనులను పూర్తిచేయాలని, త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం పరిధిలో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పై ఆరా తీశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఏ ఒక్కరు మిస్ కాకుండా ప్రతి ఒక్కరిని హియరింగ్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు సైతం చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద జలాల పరిస్థితిని పరిశీలించారు. అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ



ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి, సాగర్ నుంచి తరలిస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని అన్నారు. వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇర్రిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్, వైరా ఈఈ బాబురావు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, తహసీల్దార్లు వినయేందర్ రెడ్డి, అరుణ, ఇరిగేషన్ ఏఈ విక్రమ్ తో పాటు పలువురు మున్సిపల్, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

### మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ శాసనసభలో అడగడానికి వెళ్తున్న శాసనసభ్యులను మహిళా శాసనసభ్యులను గాయపరిచి అవమాన పరచడం సరైన విధానం కాదని రాష్ట్ర సరోగకి బోర్డు మెంబర్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి అన్నారు మంగళవారం రోజున 40వ డివిజన్లోని చెట్లోళ్ల గడ్డ వద్ద బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడినారు అధికారంలోకి రావడానికి అనేక హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు పరచకుండా అడిగేవారి ని అడగకుండా నిర్బంధం విధిస్తూ పోలీసులు అరెస్టులు చేయిస్తున్నారని ఆమె అన్నారు.మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సాధ్యం కానీ హామీలు ప్రకటించి 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు పరచకపోవడం వలన ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలన ఎప్పుడు పోతుందోనని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు హామీలు నెరవేర్చాలని అసెంబ్లీలో అడగడానికి వెళు _న్న శాసనసభ్యులను పోలీసులచే అడ్డగింపజేసి వారి ని గాయపరిచి మహిళా శాసన సభ్యులను అవమానపరచి వారు గొంతు నొక్కడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపరచకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మసూద్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ కక్షపూర్వకంగా వ్యవహరిస్తుందని ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు మహిళా శాసనసభ్యులను అవమాన పరచడం యావత్ తెలంగాణ ప్రాంత ప్రజలకు జరిగిన సంఘటనగా భావించవలసి వస్తుంది అని అన్నారు మాజీ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం సుల్తానా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన



హామీలను నెరవేర్చాలని ఎవరైనా అడిగితే అట్టి వారిపై కేసులు అరెస్టులు చేయిస్తున్నారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం మట్టిలో కలిసిపోయిందని ఆమె అన్నారు ధర్నాలో పాల్గొన్న సభ్యులందరూ రేవంత్ రెడ్డి పాలన పోవాలి కెసిఆర్ సర్కారు రావాలి నిరంకుశ పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి గద్దె దిగాలని రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి మర్రి శ్రీనివాస్ పోలేపాక రాజన్ బాబు మరుపల్ల గౌతం అంకం దేవానంద్ గోనె మధు గుల్ల పెల్లి కర్ణ అస్మా ఎలుగల మానస ఈగ అరుణ ఆవునూరి చిన్న సునీత కట కం ప్రియాంక చెల్పూరి మంజుల పేర్న రవి వెంగళ రాజనర్సు నరిగే సదానందం కుండె సదానందం క్యాతం రాజేందర్ లు ఉన్నారు.

## అయ్యప్ప సేవా పరపతి సంఘం సభ్యుడు పాలకుర్తి శ్రీనుకు అకాల మృతి.

### శ్రీను కుటుంబ సభ్యులకు అయ్యప్ప సేవ పరపతి సంఘం ఆధ్వర్యంలో హార్దిక సహాయం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రంగసాయిపేట అయ్యప్ప భక్తుడు అయ్యప్ప సేవా పరపతి సంఘం లో సభ్యుడు పాలకుర్తి శ్రీను లడ్డు శీను చనిపోవడం బాధాకర విషయం వారి కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తూ అయ్యప్ప సేవా పరపతి సంఘం నుండి 15వేల రూపాయలు కుటుంబానికి కమిటీ ఆర్థిక సాయం అందించిన అధ్యక్షులు కొల్లూరు యోగానంద్ హనుమాన్ల రమేష్, నందా రమేష్, కొల్లూరి శ్రీనివాస్, బజురి వీరేశం, దామర కొండ కరుణాకర్, సోమ అనిల్, గోషాల మల్లికార్జున్ కత్తి ఎల్లా గౌడ్ ,ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు వాళ్ళ ఇంటికి పోయి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొల్లూరు యోగానంద్ మాట్లాడుతూ నిజానికి స్వతంత్ర భారతంలో చావు కూడా ఒక పెళ్లి లాంటిదే బ్రదర్ అని శ్రీశ్రీ రాసినటువంటి కవిత ఈరోజు సమాజంలో ఖర్చులతో కూడుకున్న పని ఏర్పండి చేదోడు వాదోడుగా ఈ సంఘాలు సంఘాలలో సభ్యులుగా ఉండడం ఎంతో కొంత సహాయం చేస్తున్నటువంటి సంఘాలను అభినందించవలసిన విషయం ఆయన అన్నారు.



## 2026లో పాల్గొననున్న జీడబ్ల్యూఎంసీ కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో సెప్టెంబర్ 9 నుంచి 11 వరకు నిర్వహించనున్న 13వ (ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫర్ వేస్ట్ వాటర్ టెక్నాలజీ) ఇండియా 2026లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టీ. వెంకన్న పాల్గొననున్నారు.తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో ఎంపికైన మున్సిపల్ కమిషనర్లు, సీనియర్ అధికారులతో కూడిన ప్రతినిధి బృందంలో భాగంగా కమిషనర్ వెంకన్న ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.పట్టణ నీటి నిర్వహణ, మురుగునీటి శుద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, బయోగ్యాస్, ఈ-వేస్ట్ తదితర ఆధునిక పర్యావరణ సాంకేతికతలపై నిర్వహించే ప్రదర్శనలు, సాంకేతిక సమావేశాలు, నిపుణులతో చర్చలు, జ్ఞాన మార్పిడి కార్యక్రమాల్లో కమిషనర్ వెంకన్న పాల్గొననున్నారు.ఈ కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న ఆధునిక ాంకేతికతలు, ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి వరంగల్ నగరంలో పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఉపయోగపడనున్నాయి.



# మంత్రికి మద్ది దంపతుల ప్రార్థనలు





## రాజకీయ క్రీడలో పావుగా మద్ది శంకర్.

## మానసిక వేదనలో మద్ది కుటుంబం..

## కరుణామయుడు కాకా ప్రతిబింబం గడ్డం వినోద్, వివేక్, వంశీకృష్ణలు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి బి క్లాస్ క్వార్టర్ ను సింగరేణి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడిగా పేరున్న మద్ది శంకర్ నివాసం ఉంటున్న క్వార్టర్ పై మంగళవారం సింగరేణి అధికారులు ఆసిఫ్, కార్తిక్, సెక్యూరిటీ అధికారి ప్రదీప్, సెక్యూరిటీ సిబ్బంది, పోలీసుల సమక్షంలో క్వార్టర్ తాళాలు పగలగొట్టిన తిరు మండలంలో తీవ్ర చర్చకు తెరలేపింది. ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తాళాలు పగలగొట్టి సింగరేణి సిబ్బంది సామాన్లు తరలించడం జరిగింది. మంత్రి వివేక్ వెంకటస్వామి మాజీ ముఖ్య అనుచరుడిగా, విశ్వాసపాత్రుడిగా నాలుగేళ్ల క్రితం వరకు ఉండిన మద్ది శంకర్ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నేతృత్వంలో మద్ది శంకర్ గులాబీ పార్టీలో చేరి ఎన్నికల నేపథ్యంలో గడ్డం వివేక్ పై, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సమయంలో గడ్డం వంశీకృష్ణ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గత సంవత్సరం క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో బాల్క సుమన్ అరెస్ట్ సందర్భంగా మరోమారు మద్ది శంకర్ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ పై వ్యాఖ్యలు చేశారు. బి.ఆర్.ఎస్ పాలనలో ప్రభుత్వ సలహాదారులుగా వివేక్ ఉన్న సమయంలో వివేక్ కోసం కేటాయించిన క్వార్టర్ లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట సహాయంతో మద్ది శంకర్ నివాసం ఉంటున్నారు. గత ఏడాది క్యాతనపల్లి ఎన్నికల సమయం నుండి మద్ది శంకర్ నివాసం ఉంటున్న క్వార్టర్ కు సింగరేణి సిబ్బంది విద్యుత్, నీటి సరఫరా రెండుసార్లు వివిధ సందర్భాల్లో నిలిపివేశారు. ఎలాంటి సదుపాయాలు లేకపోయేసరికి నెలల పాటు రాత్రి సమయంలో సమీపంలోని ఆలయాల్లో మద్ది శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించిన దృశ్యాల గురించి తీవ్ర చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో గులాబీ పార్టీ నాయకులు కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులతో సిండికేట్ కావడం జరిగిందనే ఆరోపణలతో వారిలో ఎవ్వరు అవాకులు చవాకులు పేల్చిన వెనువెంటనే అధికార వేటు మద్ది శంకర్ పై పడుతుండటం జరుగుతుందని మద్ది శంకర్ అనుచరులు పలువురు పేర్కొంటున్నారు. మంగళవారం మద్ది శంకర్ లేని సమయంలో బి నలుబై క్వార్టర్ పై మెరుపు వేగంగా దాడి చేసిన అధికారులు నెలల నుండి చెబుతున్నట్లు పలుమార్లు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. కోర్ట్ ఏర్పాటు కావడం కోర్ట్ వారి కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేయడం కోసం కాలి చెపుతున్నట్లు కొత్తగూడెం సింగరేణి ముఖ్య




కార్యాలయం నుండి తమకు




అదేశాలు ఉన్నట్లు తెలిపారు. ఎవ్వరు లేని సమయంలో తాళాలు పగలగొట్టడం సామాన్లు తరలించడం ఏమిటని ప్రశ్నిస్తే పై అధికారుల ఆదేశాలు అంటూ మాట్లాడటానికి అధికారులు నిరాకరించారు.

**కరుణామయుడు కాకా ప్రతిబింబం గడ్డం వినోద్, వివేక్, వంశీకృష్ణలు..**

అంచనాలకు అందని నాయకుడు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి. ఒక మనిషి కోసం ఎంత దూరమైనా వెళ్ళగలిగే వ్యక్తిత్వం ఆయనకు సొంతం. పనితో మాత్రమే ఆయనకు దగ్గరవగలం అని ఆయన కోసం పని చేసే వాళ్ళు రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో ఉన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి కే.కే టూ భూగర్భ బొగ్గు గనిని ఉపరితల గనిగా మార్చే క్రమంలో ప్రోజెక్ట్ కోసం రైతుల నుండి భూ సేకరణ చేస్తున్న సమయంలో ప్రజాభిప్రాయ సదస్సులో నిరసనలు, లాఠీ చార్జ్, అరెస్టులు చోటుచేసుకున్నాయి. నాడు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా ఉన్న గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ యంత్రాంగంతో తలపడిన తీరు నల్ల నెలలో నేటికీ సజీవం. బాధితులు చేసిన ఆందోళన అక్కడ జరిగిన లాఠీ చార్జ్ల పై తన హితుల ద్వారా నివేదిక తయారు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడటంలో వివేక్ ముందు వరసలో నిలుచున్నారు. ఊహాగానాలకు, వదంతులకు చోటు ఇవ్వకుండా పూర్తి ఆబ్జెక్టివ్ వనిచేసే తీ ం ు క ు ప్రతికగా వివేక్



నిలుస్తారని అయన హితులు, సన్నిహితులు చెబుతారు. బి.ఆర్.ఎస్ పాలనలో ఇంటర్మీడియట్ విద్యార్థులు తమ హక్కుల్ని కోల్పోతున్నారని విద్యార్థుల ఆత్మహత్యల పై ఘంటాపదంగా మాట్లాడిన వ్యక్తిగా, కోల్ బెల్ట్ లో వ్యవస్థీకృతమైన అన్ని అణచివేతలను, ఉల్లంఘలను గుర్తించడం బాధితులకు అండగా నిలవడం గడ్డం కుటుంబ సభ్యుల్లో సాక్షాత్కరిస్తుంది. మంత్రి ఇంటర్వ్యూలలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం ఇవ్వడం, తీవ్ర ఒత్తిడిలోను ఆయన హాస్య చితురత ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఆదర్శాలను చెప్పడం వేరు, ఆదర్శంగా ఉండడం వేరు, వివేక్ రెండవ రకం ఆయన ఒక ఆదర్శం, ఆయన సింప్లిసిటీ, కమిట్మెంట్ ఇంటా, బయట, రాజకీయాల్లో, లోపల, వెలుపల, తనలో తాను ఇతరులతోనూ ఇలా అన్నింట ఒకేలా ఉండే అతని వ్యక్తిత్వం గొప్పదని అని బెల్ట్ ప్రజల నమ్మకం. ఆ నమ్మకంతో ఎన్నికలకు నెల రోజుల సమయం కూడా లేని సమయంలో వివేక్ వెంట మహాసాగరంలా జనం కదిలివచ్చారు. అలాంటి నేత వెంట అత్యంత విశ్వాసపాత్రుడుగా విశ్వసనీయంగా నిన్నటివరకు పని చేసిన నాయకుడు జిల్లాలో మద్ది శంకర్ తప్పా మరొకరు లేరు. గడ్డం కుటుంబంతో మూడు దశాబ్దాల అనుబంధంలో మద్ది శంకర్ ప్రత్యేక గుర్తింపు పొందటం వివేక్ పర్యటన సందర్భంగా మద్ది ఇంటికి వచ్చే వివేక్ కు ఉదయం అల్పాహారం నుండి, భోజనం వరకు మాతృమూర్తి మద్ది శంకర్ జీవిత భాగస్వామి రమాదేవి స్వయంగా వడ్డించడం స్థానికంగా మరుపురాని జ్ఞాపకాలుగా చెప్పుకుంటారు. గడ్డం కుటుంబ సభ్యులను నమ్ముకున్న మద్దికి వివేక్ ఆర్థికంగా అండగా నిలిచిన సందర్భాలు లేకపోలేదు. ప్రగతిశీల భావాలు, శత్రువులను సైతం క్షమించే మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన మంత్రి వివేక్ వెంకటస్వామికి అత్యంత సామాన్య నాయకుడు, పూర్వపు మంత్రి మాజీ విశ్వాసపాత్రుడు మద్ది శంకర్ నడుమ ఎడబాటు కారణంగా మద్ది శంకర్ కుటుంబం తీవ్రమైన మానసికక్షోభను అనుభవిస్తుంది. ఈ నేపథ్యంలో మద్ది శంకర్ చేసిన వ్యాఖ్యల పై శంకర్ జీవిత భాగస్వామి రమాదేవి చేతులు జోడించి క్షమించమని మంత్రిని వేడుకుంటున్న తిరు కనిపిస్తుంది. రాజకీయంగా ఎవరైనా ఏదో వర్గానికి చెందిన వారై ఉంటారు. వాటి కారణంగా సంబంధిత స్వభావం లక్షణాలు అనివార్యంగా అలవడి ఉంటాయి. పై స్థాయి నాయకుల కారణంగా కింది స్థాయిలో నాయకులు చాలా మటుకు ఆరోపణలు, విమర్శలు, అవ లక్షణాలు, ఆధిపత్య లక్షణాలు ఉండటం సహజం. ప్రగతిశీల భావాలు కలిగిన వారు ఆ లక్షణాలను ప్రయత్న పూర్వకంగా వదిలించుకొని నూతన విలువలకు మద్దతు ఇవ్వడం ద్వారా మనిషి వ్యక్తిత్వానికి, ప్రగతిశీలతకు కొలబద్దగా నిలబెడుతుంది. ఇలా ఆలోచన చేయడంలో మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన గడ్డం కుటుంబం సమాజంలో చాలా మందిని నిరంతరం అప్రమత్తం చేసే ఒక దిక్సూచిగా నిలుస్తున్న సందర్భంగా మద్ది శంకర్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి క్షమించగలిగితే మంత్రి వివేక్ వెంకటస్వామి అయన కుమారుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణలు మరో మెట్టు ఎక్కడం జరగదంటారా?.....

## ఆర్ట్స్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఐడీఎఫ్సీ బ్యాంక్ సౌజన్యంతో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు వివరాలు, పాస్వర్డ్లు, ఓటీపీలు ఇతరులకు వెల్లడించవద్దని తెలిపారు. బ్యాంకు అధికారులు నాగులు మారవెల్లి, సంతోష్, విజయ్ గోపాల్ సైబర్ మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్, అంజన్‌రావు, అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కుడా చైర్మన్ గుండు సుధారాణికి .

### మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కుడా (కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్ గుండు సుధారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కుడా చైర్మన్‌గా గుండు సుధారాణి నియమితులైన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుడా పరిధిలో పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేలా సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. కుడా చైర్మన్‌గా గుండు సుధారాణి విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని మంత్రి ఆకాంక్షించారు.



## శాసనసభ స్పీకర్ ను అవమానించిన తాత మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### -మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**నీలగిరి వార్త**

అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ అన్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్ మాట్లాడుతూ అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలు ప్రజల్లో తప్పుడు సంకేతాలు తీసుకెళ్తాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,ప్రధాన కార్యదర్శి రొమాల రమేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు వేముల భాస్కర్,లింగాల లింగయ్య,బాసవేని శ్రీనివాస్,పడాల భాగ్యలక్ష్మి రాజన్న,కోలేపాక కవిత మల్లేశం,గుండవేని మమత తిరుపతి,ఆరే శ్రీజ రాజశేఖర్,దానే అనసూర్య ఓదెలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల భాస్కర్,బైరిశెట్టి సంపత్,కోలేపాక స్వామి,గుజ్జుల బాపురెడ్డి,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,కడారి కుమారస్వామి,పలు ఉపసర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలిగా దెబ్బేట చంద్రకళ

**నీలగిరి వార్త**

తెలంగాణ మలిదశ ఉద్యమంలోనూ,పేద, బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధనలోనూ నిరంతరం ముందుండి పోరాడిన ప్రముఖ ఉద్యమ కళాకారిణి, దళిత రత్న.అవార్డు గ్రహీత పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన దెబ్బేట చంద్రకళ ను దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షు రాలిగా నియమిస్తూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బత్తుల చంద్రమౌళి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం, దళిత,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం చంద్రకళ సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నారని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్, జాంబవ, అరుంధతి వంటి మహనీ యుల ఆలోచనా విధానా న్ని, ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో దళిత మహిళల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జేఏసీ రాష్ట్ర నాయకత్వానికి,నిరంతరం తనకు సహకరిస్తున్న సహచరులకు, మద్దతుదారులకు చంద్రకళ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధన కోసం, మహిళల సమస్యల పరిష్కారం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడు తానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.దెబ్బేట చంద్రకళ నియామకం పట్ల పలువురు దళిత,బహుజన సంఘాల నాయకులు, ఉద్యమకారు లు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రకళ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తెలంగాణ వెలుగులకు సింగరేణి భరోసా..





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు అవసరాలు అధికం కాగా సింగరేణి సంస్థ తెలంగాణకు అండగా నిలుస్తోందని మంగళవారం సింగరేణి సంస్థ ప్రకటన ద్వారా తెలిపింది. ఎల్.నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో దేశంలోని పలు విద్యుత్ సంస్థలు సింగరేణి వైపు చూస్తూ తమకు బొగ్గు సరఫరా చేయాలని కోరారు. సింగరేణి బొగ్గుకు ఇంతటి డిమాండ్





ఉన్నప్పటికీ సంస్థ మాత్రం తెలంగాణ విద్యుత్ అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరాకు భరోసా కల్పించాలన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణలోని విద్యుత్ కేంద్రాలకు సింగరేణి నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేస్తోందని అన్నారు. కీలక సమయాల్లో విద్యుత్ రంగానికి అండగా నిలుస్తూ రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక ప్రగతికి చోదకశక్తిగా మారుతోందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలకు బొగ్గు విక్రయం ద్వారా వాణిజ్య అవకాశాలు ఉన్నప్పటికీ సంస్థ వాణిజ్య ప్రయోజనాల కన్నా స్వరాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం అన్న విధానంతో ఉత్పత్తి చేసిన బొగ్గులో తెలంగాణ అవసరాలకే సింహభాగం కేటాయిస్తూ తద్వారా రాష్ట్ర విద్యుత్ రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న తీరు గురించి పేర్కొన్నారు.

## ప్రతీ పది టన్నుల్లో తొమ్మిది టన్నులు తెలంగాణకే..

సింగరేణి సంస్థ తాను ఉత్పత్తి చేసిన బొగ్గును దీర్ఘకాలిక ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలకు సరఫరా చేస్తూ వస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన పలు విద్యుత్ సంస్థలకు కొన్ని దశాబ్దాలుగా బొగ్గు రవాణా చేస్తూ ఆయా రాష్ట్రాల ఇంధన అవసరాలను తీరుస్తోంది. అయితే దేశంలో నెలకొన్న ఎల్.ని.నో పరిస్థితుల నేపథ్యంలో వర్షాకాలంలోనూ విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ విద్యుత్ అవసరాలకు సింగరేణి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. విద్యుత్ రంగానికి సరఫరా చేస్తున్న ప్రతీ పది టన్నుల బొగ్గులో దాదాపు తొమ్మిది టన్నులు తెలంగాణలోని విద్యుత్ కేంద్రాలకే చేరుతుండటం విశేషం. గడిచిన ఆగస్ట్ నెలలో సింగరేణి 40,51,312 టన్నుల బొగ్గును దేశంలోని విద్యుత్ సంస్థలకు సరఫరా చేయగా అందులో 36,25,937 టన్నుల బొగ్గును తెలంగాణలో ఉన్న విద్యుత్ సంస్థలకు రవాణా చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జెన్ కోలకు దాదాపు 90 శాతం సరఫరా జరిగింది. సగటున ఒక రోజుకు 1,30,687 టన్నుల బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తుండగా. తెలంగాణ థర్మల్ కేంద్రాలకు సగటున రోజుకు 1,16,966 టన్నుల బొగ్గును అందిస్తూ రాష్ట్ర ఇంధన అవసరాలు తీరుస్తోంది.

## అత్యధికంగా టీజీ జెన్ కోకు 50 శాతం బొగ్గు.

గత నెలలో కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రానికి 6,99,661 టన్నుల బొగ్గును 179 రేకుల ద్వారా సరఫరా చేయడం జరిగింది. సగటున రోజుకు 22,570 టన్నుల చొప్పున సగటున రోజుకు ఆరు రేకుల ద్వారా రవాణా జరిగింది. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి 7,99,017 టన్నుల బొగ్గును 203 రేకుల ద్వారా సరఫరా చేయడం జరిగింది. ఈ లెక్కన సగటున రోజుకు 25,775 టన్నుల బొగ్గు సగటున రోజున 7 రేకుల ద్వారా రవాణా అయింది. భూపాలపల్లి లోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ కు 1,02,959 టన్నుల బొగ్గును రవాణా చేసింది. కాగా భద్రాద్రి థర్మల్ ప్లాంట్ కు 4,14,719 టన్నుల బొగ్గును సగటున రోజుకు 13,378 టన్నుల చొప్పున బొగ్గును రవాణా చేయడం జరిగింది.

మొత్తం మీద చూస్తే తెలంగాణ జెన్కోకు గత నెలలో 382 రైల్వే రేకుల ద్వారా 20,16,356 టన్నుల బొగ్గును సింగరేణి సంస్థ రవాణా చేసింది. ఈ మొత్తం రాష్ట్రంలోని విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేసిన బొగ్గులో 50 శాతం కావడం విశేషం. అలాగే రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చుతున్న రామగుండం ప్లాంట్లకు 7,28,164 టన్నుల బొగ్గును, అలాగే ఎన్టీపీసీ తెలంగాణ ప్లాంట్‌కు 4,15,839 టన్నుల బొగ్గును సరఫరా చేయడం జరిగింది. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జైపూర్ కు 4,65,579 టన్నుల బొగ్గును సరఫరా చేయడం జరిగింది.



## సింగరేణి బొగ్గు కోసం ఇతర రాష్ట్రాల వినతులు.

దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలకు నిరంతర సరఫరా కీలకంగా మారింది. ఈ పరిస్థితుల్లో సింగరేణి బొగ్గుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా డిమాండ్ పెరుగుతోంది. కొన్నేళ్లుగా సింగరేణికి వినియోగదారుగా ఉన్న పశ్చిమబెంగాల్ లోని దామోదర వ్యాలీ కార్పోరేషన్ డీవీసీ నుంచి 1 మిలియన్ టన్నులు, దుర్గాపూర్ లోని ఎన్ టీ ఈసీఎల్ నుంచి 1.2 మిలియన్ టన్ను, ఎన్.ఎస్.పీ.సీ.ఎల్--ఝజ్జర్ (ఆరావళి) నుంచి 1 మిలియన్ టన్నుల, తమిళనాడులోని ఎన్.టీ.ఈ.సీ.ఎల్ నుంచి 2 మిలియన్ టన్నుల బొగ్గుకు, ఇతర విద్యుత్ సంస్థలు తమకు సింగరేణి బొగ్గును రవాణా చేయాలని కోరుతున్నాయి. బొగ్గుకు ఇంత తీవ్రమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో సింగరేణి సంస్థ దీనిని వ్యాపారాత్మకంగా మలుచుకునే అవకాశాలు ఉన్నప్పటికీ రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల డిమాండ్లను పక్కకు పెట్టి రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గును సరఫరా చేస్తుంది.

## రాష్ట్ర అవసరాలకు ఒడిశాలోని నైనీ బొగ్గు కూడా..

ఒడిశాలో సింగరేణి సంస్థ ఉత్పత్తిని ప్రారంభించిన నైనీ బొగ్గు గని నుంచి కూడా బొగ్గును స్వరాష్ట్రానికి తరలిస్తోంది. ఇప్పటికే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఒక్కొక్కటి చొప్పున రైల్వే రేకుల ద్వారా బొగ్గును సరఫరా చేసింది. ఒడిశాలో రవాణా ఇబ్బందులు ఉన్నప్పటికీ రానున్న రోజుల్లోనూ మరింత బొగ్గు సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉంది. నైనీలో ప్రస్తుతం 15 లక్షల టన్నుల బొగ్గు వెలికితీయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కేవలం రాత్రి వేళలో మాత్రమే అక్కడ బొగ్గును రైల్వే సైడింగ్ వరకు రవాణా చేయడానికి అనుమతి ఉన్నందున ఎక్కువ పరిమాణంలో బొగ్గు సరఫరాను పెంచలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ఉత్పత్తి చేస్తున్న నైనీ బొగ్గును కూడా రాష్ట్ర ప్రయోజనాలకు వినియోగిస్తోండటం గమనార్హం.

## ప్రత్యేక అధికారుల నియామకం ద్వారా నిరంతర రవాణాకు చర్యలు

రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క గత కొద్ది నెలలుగా సింగరేణి సహా ఇంధన సంస్థలతో అత్యున్నత సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేసి తగినంత బొగ్గు సరఫరాపై మార్గనిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తి, రవాణాను క్రమంగా పెంచుతోంది. నాణ్యమైన బొగ్గును సకాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయటం కోసం సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అయిదుగురు ప్రత్యేక అధికారులను పర్యవేక్షణ కోసం నియమించారు. దీనితో తగినంత బొగ్గు ఉత్పత్తి జరగటమే కాక సకాలంలో సీ.హెచ్.పీల ద్వారా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా అవుతోంది. ఇందుకు తగినన్ని రైల్వే రేకులను సమకూర్చుకోవడం, రవాణా చేయటం జరుగుతుంది. ఎల్నినో వల్ల రాష్ట్రంలోని విద్యుత్ డిమాండ్ గతంతో పోల్చితే పెరిగిన నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఇతర రాష్ట్రాలకు సరఫరాను తగ్గించడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

# వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి సిఐ విశ్వం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో ఈ నెల 14న జరగనున్న వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వినాయక మండపాల అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.కొవ్వూరు పట్టణ సీఐ పి. విశ్వం ఆధ్వర్యంలో మున్సిపల్, ఎలక్ట్రికల్, అగ్నిమాపక శాఖల అధికారులు మంగళవారం పట్టణ పరిధిలోని వివిధ వినాయక మండపాలను సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా పండుగ ఏర్పాట్లు, తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలపై మండపాల కమిటీ సభ్యులతో సీఐ విశ్వం పలు కీలక అంశాలపై చర్చించి, నిబంధనల అమలుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ విశ్వం మాట్లాడుతూ, చవితి మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. మండపాల నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక శాఖ సూచించిన మార్గదర్శకాలను కమిటీ సభ్యులు విధిగా అనుసరించాలని తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య, సురక్షితమైన వాతావరణంలో పండుగను జరుపుకునేందుకు కమిటీ సభ్యులంతా అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# జనసేన ఇంచార్జ్, టీవీ రామారావు జన్మదిన వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు, కొవ్వూరు జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీ రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ వేడుకలకు గ్రామ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, పార్టీ అభిమానులు మరియు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని టీవీ రామారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న అనంతరం నాయకులు ఆయన ప్రజాసేవను, రాజకీయ ప్రస్థానాన్ని కొనియాడారు.

ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులు మాట్లాడుతూ.. టీవీ రామారావు నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నిజమైన నాయకుడని ప్రశంసించారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషికి తగిన గుర్తింపు లభించాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని రాజకీయ పదవులు అధిష్టించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం రావాలని ఆకాంక్షించారు. ప్రజాక్షేత్రంలో ఆయన అడుగులు మరింత ముందుకు సాగాలని, పార్టీ అధినాయకత్వం ఆయనకు సముచిత స్థానం కల్పించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన..

**నీలగిరి వార్త**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, జమ్మికుంట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దొగ్గల భాస్కర్, మరియు పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాతకాల అనిల్, ఆధ్వర్యంలో తాత మధు దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేయడం జరిగింది.రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని గౌరవించకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమే. రాజకీయ విమర్శలు చేయడంలో తప్పు లేదు కానీ, వ్యక్తిగతంగా కించపరిచే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదు అన్నారు.ప్రజాస్వామ్యంలో పదవులకు గౌరవం ఉండాలి..రాజకీయాల్లో హుందాతనం ఉండాలి.అనుచిత వ్యాఖ్యలకు ప్రజాస్వామ్య పద్ధతిలోనే సమాధానం ఇస్తామని.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొలుగురు సదయ్య, టిపిసిసి ప్రచార కమిటీ మెంబర్ సాయిని రవి, జమ్మికుంట కౌన్సిలర్ దిద్ది రాము, ఒగ్గు రమేష్, ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ దొడ్డ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పర్లపల్లి నాగరాజు, జమ్మికుంట దుబ్బ మల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి, జిల్లా కార్యదర్శి మేకమల్ల అశోక్, ఎన్ఎస్ఐ మండల అధ్యక్షులు వాసాల సుధీర్, బోయిని రాజ్ కుమార్, రాచపల్లి శ్రీనివాస్, పంజాల అజయ్, కొండు బిక్షపతి, రోమాల రాజ్ కుమార్, శంకర్, నరసన్న, మైస రమేష్, అనిల్, పాతకల ప్రవీణ్, గుల్లి జపానియా, రమేష్, శివ, ములుగురు సతీష్, తదితరులు పాల్గొన్నారు...




# రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆందోళన:

## కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం:

**నీలగిరి వార్త**

తెలంగాణ శాసనసభ గౌరవాన్ని గౌరవ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పదవి ప్రతిష్ఠను కించపరిచే విధంగా (బిఆర్ఎస్) ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత అవమానకర వ్యాఖ్యలకు నిరసనగా రామడుగు మండలపరుశురాం గౌడ్ సర్పంచులు మహమ్మద్ మోహిజ్ గుమ్మడి మల్లేష్ మనీష్ బాల గౌడ్ బద్దం లక్ష్మారెడ్డి ఎలుక పెల్లి లచ్చయ్య జక్కుల బాబు శేఖర్ కత్తి మధు ఈశ్వర్ భువన్ గౌడ్ స్వామి దిలీప్ అనిల్ శీను రాజు రాజేందర్ జబ్బర్ కనకయ్య రామ్ రెడ్డి మాధవరెడ్డి ఎల్లయ్య తడగొండ లక్ష్మణ్ హనుమంతు నర్సింగ్ బాబు మల్లేశం రవి పోచయ్య వెంకటేష్ మాణిక్యం మార్కెట్ కమిటీ పాలకవర్గం సింగిల్ విండో పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# చిరంజీవి 'కాకా'లో అనస్వర రాజన్

## ఎంబీబీఎస్ స్టూడెంట్‌గా ఫస్ట్ లుక్ అదిరింది



మలయాళం ఇండస్ట్రీలో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయిక అనస్వర రాజన్ ఇప్పుడు తెలుగులో వరుస అవకాశాలతో బిజీగా మారుతోంది. ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు దగ్గరవుతున్న ఈ మలయాళీ బ్యూటీ.. తాజాగా మరో తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టాలీవుడ్‌లో ఆమె జోరు మరింత పెరిగినట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం అనస్వర రాజన్ చేతిలో ఉన్న ప్రాజెక్టుల్లో 'కాకా' మాత్రం ఆమె కెరీర్‌లోనే అత్యంత కీలకమైన చిత్రంగా నిలవనుంది. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో అనస్వర ఓ కీలకమైన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో ఆమె పోషిస్తున్న పాత్రపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది.అనస్వర రాజన్ పుట్టినరోజు సందర్భంగా 'కాకా' చిత్రబృందం ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో అనస్వరను ఎంబీబీఎస్ విద్యార్థిని అమ్ములుగా పరిచయం చేశారు. చాలా సహజమైన, హోమ్లీ లుక్‌లో కనిపిస్తున్న ఆమె ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సాధారణ గ్లామర్ లుక్‌కు భిన్నంగా.. ఓ మెడికల్ స్టూడెంట్‌గా అనస్వరను చూపించడం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె పాత్ర సినిమాకు కథాపరంగా ఎంత ముఖ్యమో పోస్టర్‌లోనే హింట్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా అనస్వర వెనుక భాగంలో నీడలా కనిపిస్తున్న చిరంజీవి పాత్ర.. ఈ సినిమాలో వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై ఆసక్తిని పెంచుతోంది.'కాకా' సినిమాలో అనస్వర రాజన్ చిరంజీవి కూతురు 'అమ్ములు' పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. తండ్రి-కూతుళ్ల అనుబంధం సినిమాకు కీలకమైన ఎమోషనల్ పాయింట్‌గా ఉండే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఫస్ట్ లుక్‌లో చిరంజీవిని నేరుగా చూపించకుండా ఆయన నీడను మాత్రమే హైలైట్ చేయడం ద్వారా.. అమ్ములు జీవితంలో ఆయన పాత్ర ఎంత కీలకమో చెప్పే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. దీంతో సినిమాలో అనస్వర పాత్ర కేవలం గ్లామర్ కోసమే కాకుండా కథలో బలమైన ప్రాధాన్యత కలిగి ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మలయాళ సినిమాలతో కెరీర్ ప్రారంభించిన అనస్వర రాజన్.. ఇప్పుడు టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను దక్కించుకుంటోంది. ఇప్పటికే ఆమె నటించిన తెలుగు చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంటుండగా.. తాజాగా 'అంతా రాములోరు చూసుకుంటారు' చిత్రానికి కూడా సైన్ చేసింది.దీంతో తెలుగులో ఆమె చేయబోయే సినిమాల సంఖ్య నాలుగుకు చేరినట్లు తెలుస్తోంది. అయితే వీటిలో 'కాకా' మాత్రం భారీ స్టార్ హీరోతో కలిసి నటిస్తున్న కారణంగా ఆమె కెరీర్‌కు మరింత కీలకంగా మారనుంది.మెగాస్టార్ చిరంజీవి వంటి సీనియర్ స్టార్‌తో కలిసి నటించే అవకాశం రావడం అనస్వరకు పెద్ద ప్లస్‌గా మారనుంది. ముఖ్యంగా తండ్రి-కూతుళ్ల బంధం చుట్టూ కథనం సాగితే.. ఆమె నటనకు మంచి స్కోప్ ఉండే అవకాశం ఉంది.

# సినిమా వార్తలు

## ఢిల్లీకి వీడ్కోలు.. జాతీయ చలనచిత్ర అవార్డుల వేదికలో కీలక మార్పు

జాతీయ చలనచిత్ర అవార్డుల (నేషనల్ ఫిలిం అవార్డ్స్) ప్రదానోత్సవలా విషయంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దశాబ్దాలుగా ఎన్సీఆర్ పరిధిలోని ఢిల్లీకే పరిమితమైన ఈ వేడుకను ఇకపై ప్రతి సంవత్సరం దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని చాటేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం సెప్టెంబర్ 22న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాంతం) నిర్వహించనున్నారు. ఈ చలనచిత్ర అవార్డులలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా 'ఆర్టికల్ 370' నిలవగా, ఉత్తమ నటిగా యామీ గౌతమ్ ఎంపికయ్యారు. అలాగే మమ్ముట్టి, కార్తీక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటుడు అవార్డులను గెలుచుకున్నారు. నాన్-ఫీచర్ విభాగంలో 'స్టాచ్యూదక్కించుకున్నారు. సెప్టెంబర్ 22న గుజరాత్‌లో జరగనున్న ఈ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా పాల్గొని విజేతలకు అవార్డులను ప్రదానం చేయనున్నారు.

## బ్రిటిష్ కాలం నాటి సాహస యాత్ర: విజయ్ దేవరకొండ 'రణబాలి' టీజర్ అప్‌డేట్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ, ట్యాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించారు. సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చేలా రూపొందించిన ఈ చిత్ర టీజర్‌ను సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం 4:05 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా వెల్లడించింది. ది లెజెండ్ ఆఫ్ ది కర్సడ్ ల్యాండ్ రైజెస్ అనే క్యాప్షన్‌తో వస్తున్న ఈ అప్‌డేట్ ప్రస్తుతం నెట్టింట విశేషంగా వైరల్ అవుతోంది.1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ కాలం నాటి వాస్తవిక చారిత్రక సంఘటనలు, అణచివేతకు వ్యతిరేకంగా సాగే పోరాటం నేపథ్యంలో ఈ సినిమాను అత్యంత ప్రతినవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి టి-సిరీస్ సమర్పిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్స్ అజయ్-అతుల్ అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఈ భారీ పీరియడ్ డ్రామాను దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ఖరారు చేశారు.

## ప్రభాస్ 'ఫౌజీ' షూటింగ్‌లో విష పురుగు కుట్టిందా .. అసలు నిజం బయటపెట్టిన నటుడు రాజేష్ శర్మ



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, 'సీతా రామం' ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఫౌజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. వైవిధ్యమైన కథ, ప్రభాస్ లుక్, హను రాఘవపూడి టేకింగ్ కారణంగా ఈ సినిమాపై మొదటి నుంచే పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. అయితే కొన్ని నెలల క్రితం 'ఫౌజీ' షూటింగ్ సమయంలో బాలీవుడ్ నటుడు రాజేష్ శర్మ అనారోగ్యానికి గురైనట్లు వార్తలు రావడం అప్పట్లో తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ పూర్తయిన తర్వాత ఆయనను ఓ విషపురుగు కుట్టిందని, దాని కారణంగా తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరారని ప్రచారం జరిగింది.అయితే ఈ వార్తల్లో నిజం లేదని తాజాగా రాజేష్ శర్మ స్వయంగా క్లారిటీ ఇచ్చారు. తన అనారోగ్యానికి 'ఫౌజీ' షూటింగ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో 'ఫౌజీ' షూటింగ్ సందర్భంగా దట్టమైన చెట్ల మధ్య టెక్నీషియన్లతో రాజేష్ శర్మ మాట్లాడుతున్న సమయంలో ఆయనను ఓ కీటకం కుట్టిందని అప్పట్లో బెంగాలీ నటి సుదీప ఛటర్జీ వెల్లడించినట్లు వార్తలు వచ్చాయి.ఆ సమయంలో పెద్దగా ఇబ్బంది అనిపించకపోవడంతో రాజేష్ శర్మ దానిని పట్టించుకోలేదని ప్రచారం జరిగింది. అయితే షూటింగ్ పూర్తయిన కొన్ని గంటల తర్వాత ఆయన కాలిలో తీవ్రమైన నొప్పి మొదలైందని, అనంతరం కోల్‌కతాకు వెళ్తున్న సమయంలో విమానంలో తీవ్ర జ్వరం వచ్చిందని వార్తలు వచ్చాయి.పరిస్థితి విషమించడంతో కోల్‌కతాలోని ఓ ఆసుపత్రిలో ఆయనను చేర్పించినట్లు కూడా ప్రచారం జరిగింది. దీంతో 'ఫౌజీ' షూటింగ్‌లో విషపురుగు కుట్టడం వల్లే రాజేష్ శర్మ అనారోగ్యానికి గురయ్యారనే వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాజేష్ శర్మ ఈ ప్రచారంపై స్పందిస్తూ అసలు విషయాన్ని వెల్లడించారు. 'ఫౌజీ' షూటింగ్‌లో తనకు ఎలాంటి అనారోగ్య సమస్య రాలేదని ఆయన స్పష్టం చేశారు. అది ముమ్మాటికీ అబద్ధమే. ప్రభాస్ 'ఫౌజీ' సినిమా సెట్స్‌లో నాకు ఏం జరగలేదు. నేను అనారోగ్యానికి గురి కావడం వెనుక ప్రభాస్ కానీ, ఆయన సినిమా యూనిట్ కానీ ఎంత మాత్రం బాధ్యులు కారు. వాళ్లందరూ మంచి వ్యక్తులు అని రాజేష్ శర్మ పేర్కొన్నారు.హైదరాబాద్‌లో షూటింగ్ చేస్తున్న సమయంలో తనకు ఎలాంటి సమస్య ఎదురుకాలేదని ఆయన తెలిపారు. కోల్‌కతాకు వెళ్లిన తర్వాత ఒకట్రెండు రోజులకు మాత్రమే తన ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా మారిందని వివరించారు. తన అనారోగ్యానికి అసలు కారణం విషపురుగు కాటు కాదని రాజేష్ శర్మ వెల్లడించారు. తన కుడి కాలును చాలా కాలంగా ఇబ్బంది పెడుతున్న చర్మ సంబంధిత సమస్య కారణంగా ఇన్‌ఫెక్షన్ వచ్చిందని తెలిపారు.తనకు డయాబెటిస్ ఎక్కువగా ఉండటం, ప్రారంభ దశలో ఆ సమస్యను పెద్దగా పట్టించుకోకపోవడం వల్ల ఇన్‌ఫెక్షన్ మరింత తీవ్రతరం అయిందని ఆయన వివరించారు. దీంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని, అయితే దీనికి 'ఫౌజీ' షూటింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

# మోక్షజ్ఞ బర్త్ డేకి ఫ్యాన్స్‌కి ట్రీట్..



గోపీచంద్ మలినేని దర్శకత్వంలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటిస్తోన్న ఎన్‌బీకే 111 మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. గత కొంతకాలంగా ఎన్‌బీకే 111 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు తాజాగా టైటిల్ ఖరారు చేశారు. బాలయ్య కుమారుడు నందమూరి మోక్షజ్ఞ తేజ పుట్టినరోజును పురస్కరించుకుని టైటిల్‌ను రివీల్ చేశారు. బాలయ్య - గోపీచంద్ మలినేని మూవీకి దాదా అనే టైటిల్‌ను కన్ఫర్మ్ చేస్తూ మేకర్స్ పోస్టర్ విడుదల చేశారు. దీనికి సంబంధించి పోస్ట్ వైరల్ అవుతోంది. వీరశివారెడ్డి వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత నందమూరి బాలకృష్ణ-గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ కావడంతో ఎన్‌బీకే 111పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటి వరకు ఈ సినిమాకు టైటిల్ ఏంటన్నది మాత్రం నిర్మాతలు ప్రకటించలేదు. అయితే అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ.. సెప్టెంబర్ 6వ తేదీన ఎన్‌బీకే 111 టైపేరే.. నాకు గురిపెట్టడానికి ఒంటిలో పొగరు, వేలికి ట్రిగ్గరు ఉంటే సరిపోదు, బుల్లెట్స్‌కి బలుపుండాలి, గన్స్‌కి గట్స్ ఉండాలి అంటూ తన మార్క్ పంచ్ డైలాగ్‌తో అభిమానులను అలరించారు. దాదాలో బాలయ్య సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలయ్యను ఢీకొట్టే పవర్‌ఫుల్ విలన్‌గా హీరో మంచు మనోజ్ కనిపించనున్నారు. మిగిలిన నటీనటుల వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల పెద్దితో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ప్రముఖ నిర్మాత వెంకట సతీశ్ కిలారు తన వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై దాదా సినిమాను నిర్మిస్తున్నారు. బాలయ్య ఫేవరెట్ మ్యూజిక్ డైరెక ప్రారంభించి.. నాన్‌స్టాప్ షెడ్యూల్స్‌తో శరవేగంగా కంప్లీట్ చేయాలని గోపీచంద్ మలినేని భావిస్తున్నారు. షూటింగ్‌కు 2 నెలలే సమయం ఉండటంతో దానికి తగిన విధంగా షూటింగ్ ప్లాన్ చేస్తున్నారని సినీ వర్గాలు తెలిపాయి.

# ఆదర్శ కుటుంబం వాయిదా

విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ఆదర్శ కుటుంబం'.ఈ కాంబినేషన్ కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, బ్రహ్మాజీ, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అయితే గత కొన్ని రోజులుగా సినిమా రిలీజ్‌పై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వచ్చాయి. అప్‌డేట్స్ ఆలస్యం కావడంతో సినిమా అక్టోబర్ 2న విడుదల కాకపోవచ్చనే ప్రచారం జరిగింది. అక్టోబర్ 16కు వాయిదా పడుతుందనే వార్తలు కూడా వినిపించాయి. దీంతో వెంకీ అభిమానుల్లో సందేహాలు మొదలయ్యాయి.ఈ రూమర్లకు నిర్మాత సూర్యదేవర నాగవంశీ చెక్ పెట్టారు. అప్‌డేట్స్ ఆలస్యమైనందుకు అభిమానులకు క్షమాపణలు చెప్పారు. అదే సమయంలో 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తుందని స్పష్టం చేశారు. గాంధీ జయంతితో పాటు దసరా సెలవులు కూడా కలిసిరావడంతో ఈ రిలీజ్ డేట్ సినిమాకు ప్లస్ అయ్యే అవకాశం ఉంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కావడంతో పండుగ సీజన్‌లో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. సినిమా రిలీజ్‌కు ముందు నెల రోజుల పాటు భారీ ప్రమోషనల్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. దీనికి చూాఖ47వీశీత్స్ట్ర అనే పేరు పెట్టారు. ప్రతి వారం కొత్త కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. నాగవంశీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం వచ్చే వారం ప్రారంభంలో టీజర్ విడుదల కానుంది. రెండో వారంలో ఫస్ట్ సింగిల్ రానుంది. సెప్టెంబర్ చివరి వారంలో థియేట్రికల్ ట్రైలర్ విడుదల చేయనున్నారు. ఇవే కాకుండా ప్రతి వారం ఒక మ్యూజికల్ కంటెంట్‌ను కూడా విడుదల చేయనున్నారు. దీంతో సినిమా రిలీజ్ వరకు సోషల్ మీడియాలో బజ్ కొనసాగించేలా ప్లాన్ చేశారు.




## కథన మాయాజాలాన్ని ఆవిష్కరించే 'స్క్రీన్‌ప్లే మాస్టర్ సుకుమార్

దైన పుస్తకం 'స్క్రీన్‌ప్లే మాస్టర్ సుకుమార్'. డాక్టర్ ప్రవీణ్ యజ్జల రచించిన ఈ గ్రంథం, కేవలం దర్శకుడు సుకుమార్ సినిమాల కథల గురించి కాకుండా ఆ కథల వెనుక ఉన్న బలమైన పునాదులను, ఆయన స్క్రీన్ ప్లే ఆదర్శవంతమైన పాత్రలను కాకుండా, ఆత్మగౌరవ గాయాలున్న సహజమైన మనుషులను సృష్టించి వారి మానసిక సంఘర్షణ ద్వారా కథను నడిపించే సుకుమార్ శైలిని రచయిత ఇందులో అక్షరబద్ధం చేశారు. మేధోపరమైన చిక్కుముడులకు భావోద్వేగాలను జోడించి ఆయన చేసిన ప్రయోగాలు, పల్లెటూరి రాజకీయాలను ప్రపంచ స్థాయి కథన పద్ధతుల్లో మలిచిన తీరును ఈ పుస్తకం కళ్లకు కడుతుందన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.